ANDHRA JYOTI, Vijayawada Regd. No. 175

Telephone : 1343

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌సెట్
లైన్ బ్లాకులు
సకాలంలో చేసిఇవ్వగలము
ఆంధ్రజ్యోతి
బో. బా. నెం. 334, విజయవాడ-2

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120153

చందారేట్లు

| | విజయవాడలో | బయట |
|---|---|---|
| | రు. న. | రు. న. |
| సంవత్సరానికి | 28.00 | 31.00 |
| ఆరు మాసాలకు | 14.00 | 15.50 |
| మూడు మాసాలకు | 7.00 | 7.90 |
| ఒక మాసానికి | 2.40 | 2.65 |

ఆంధ్రజ్యోతి, బో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 51 || విజయవాడ, ఆగస్టు 21, 1962 మంగళవారం || 6 పేజీలు :: 7 నయాపైసలు

# సింగరేణి బొగ్గు గనుల విస్తరణకు కేంద్రం సహాయం

## వాటి అభివృద్ధి కార్యక్రమం నిర్వహణకై పూర్తి నిధులను సమకూర్చడానికి ఢిల్లీ అంగీకారం

## కంపెనీకి 2.5 కోట్ల మేరకు అప్పులను మంజూరు చేసినట్టుకూడా నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

ఆంధ్రప్రదేశ్‌లోని సింగరేణి బొగ్గు గనుల కంపెనీ వారు తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడానికి కావలసిన పూర్తి నిధులను సమకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సమ్మతించినట్టు తెలియవచ్చింది.

ఈ నిధులను రాష్ట్రప్రభుత్వం సమకూర్చగల స్థితిలో లేనందున కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించినట్టు 1961 వ సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలో ఈ కంపెనీ తెలియజేసింది.

ఈ కంపెనీ నివేదికను నేడు రాజ్యసభకు సమర్పించారు.

ఈ కంపెనీకి భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఏ పద్ధతులలో సహాయం చేయవలెనన్న అంశం గురించి, ఈ కంపెనీ వ్యవహారాల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అధికారం గురించి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడంద్వారా పరిశీలన జరుగుతున్నట్టు ఈ నివేదిక వివరిస్తున్నది.

కాగా, ఈ కంపెనీకి మొత్తం 2.5 కోట్ల రూపాయలమేరకు రెండుదఫాలుగా అప్పులు మంజూరు చేయబడినవని, అంతేకాక మరి 3.5 కోట్ల రూపాయల మేరకు సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత పంచవర్షం బడ్జెట్టులో అవకాశాన్ని కల్పించారట. అందులో 3.25 కోట్ల రూపాయల సొమ్ము వాటా పెట్టుబడి రూపంలో, మిగిలిన 25 లక్షల రూపాయల సొమ్ము అప్పు రూపంలో సమకూర గలదని ఈ నివేదిక తెలియజేస్తున్నది.

స్థానిక విద్యుచ్ఛక్తి సరఫరాను అభివృద్ధిపరచే నిమిత్తం కొత్తగూడెం బొగ్గు గనులవద్ద నెలకొల్పుతున్న ఆరవై మెగావాట్ల శక్తిగల రెండు ఆవిరవు విద్యుచ్ఛక్తి ఉత్పాదన కేంద్రాల అవసరాలను తీర్చడానికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 0.5 మిలియన్ టన్నులవరకు పెంచడానికి కంపెనీ సంకల్పించింది.

1961 వ సంవత్సరంలో ఉత్పత్తిలో 3.5 లక్షల టన్నుల వరకు తగ్గుదల వున్నప్పటికి కంపెనీ లాభాలు 14.91 లక్షలవరకు పెరిగినట్టు ఈ నివేదిక సూచిస్తున్నది.

కిందటి సంవత్సరంలో ఈ కంపెనీకి 41.44 లక్షల రూపాయల మేరకు నికర లాభాలు రాగా, ఈ సంవత్సరంలో దానికి 56.36 లక్షల రూపాయల వరకు నికర లాభాలు వచ్చాయి. 1960 లో నూటికి ఏడు వంతుల వరకు డివిడెండులు ప్రకటించగా ఈ ఏడాదిలో అవి నూటికి ఆరవంతు వరకు పెరిగాయి.

ఈ బొగ్గు గనుల తృతీయ ప్రణాళికా ఉత్పత్తి లక్ష్యం 5.65 మిలియన్ టన్నులు అంచెలవారీగా అమలుపరచడానికి తలపెట్టిన ఉత్పత్తి కార్యక్రమం ప్రకారం ఈ సంవత్సరంలో 30 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయవలసి వున్నది. కాని, వాస్తవంగా 28.50 లక్షల టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తి అయింది. ఉత్పత్తిని ఈ తగ్గుదలకు విద్యుచ్ఛక్తి కొరత, కార్మిక సంబంధమైన చిక్కులు కారణాలు. ఈ సంవత్సరంలో 32 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయవలసి వుంటుంది.

1961 లో ఈ బొగ్గుగనులకు చెందిన వివిధ కేంద్రాలనుంచి దాదాపు నాలుగు లక్షల టన్నులవరకు అదనంగా బొగ్గు సరఫరా అయింది. కొత్తగూడెం, బెల్లంపల్లి, మందమరి, రామగుండం ప్రాంతాలలో కొత్త గనులను అభివృద్ధిపరచడంలో సాధించిన అభివృద్ధి ఈ కంపెనీ 1961లో సాధించిన విజయాలలో ముఖ్యమైనది.

కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు గనులు, ఇంధనం శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ, ఈ కంపెనీవారు తమ విద్యుచ్ఛక్తి కొరతను తొలగించుకొనడానికై ప్యాకేజి సెట్లను కొనుగోలుచేయడానికి సంకల్పించారని, ఈ సందర్భంలో వివిధ దేశాల నుంచి వచ్చిన టెండర్లను ప్రస్తుతం పరిశీలిస్తున్నారని తెలియజేశారు.

1961-62వ సంవత్సరంలో ఈ కంపెనీకి 131.50 లక్షల రూపాయల మేరకు విదేశ మారక ద్రవ్యాన్ని కేటాయించారు

కంపెనీవారు 145 లక్షల రూపాయల మేరకు విదేశ మారక ద్రవ్యాన్ని మంజూరు చేయాలని కోరారు.

ప్రస్తుత సంవత్సరంలో ఈ కంపెనీకి 342.16 లక్షల రూపాయల మేరకు విదేశ మారకద్రవ్యం అవసరం కాగలదని అంచనా వేశారు. అందులో ఏప్రిల్‌నుంచి 175.75 లక్షల రూపాయల మేరకు విదేశ మారక ద్రవ్యాన్ని కేటాయించారు.

ఈ కంపెనీకి తృతీయ ప్రణాళికలో కేటాయించిన 20 కోట్ల రూపాయల సొమ్ములో 8 కోట్లు లోతుగావున్న గనుల నుంచి పదిలక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి ఖర్చు అవుతుందని అంచనా వేసినట్టు మంత్రి చెప్పారు.

## అణ్వాస్త్ర పరీక్షల నిషేధం సమస్య

### పరిమితమైన ఒప్పందం విషయమై అమెరికా పరిశీలన

వాషింగ్టన్, ఆగస్టు 20— అణ్వాస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం విషయంలో మొట్టమొదటగా వాతావరణంలో జరిపేవాటిని నిలిపివేయడానికి వీలుగా ఒడంబడికను కుదుర్చుకొనాలన్న ప్రతిపాదనను సమర్పించడం గురించి అమెరికా పరిశీలిస్తున్నట్టు నిన్న విదేశాంగ శాఖాధికారులు తెలియజేశారు.

అన్నిరకాల అణ్వాస్త్ర పరీక్షలను నిషేధించడానికి సమగ్రమైన ఒడంబడికను కుదుర్చుకొనడమే ఇప్పటికీ అమెరికా పరమ లక్ష్యమని వారు వివరించారు.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి తొలిచర్యగా వాతావరణంలో నిర్వహించే అణ్వాస్త్ర పరీక్షల విషేధానికి ప్రయత్నించాలని అమెరికా ఆలోచిస్తున్నట్టు వారు స్పష్టం చేశారు.

హిందూమహాసభ వార్షిక మహాసభ డిసెంబర్ 29 వ తేదీ నుంచి జనవరి ఒకటవ తేదీ వరకు కలకత్తాలో జరుగుతుందని ఆగస్టు 19వ తేదీన మహాసభ కార్యాలయం వారు ప్రకటించినట్టు న్యూఢిల్లీ వార్త.

వరద బాధితుల సహాయార్థం భారత్ రెడ్‌క్రాస్ సంఘానికి సోవియెట్ ప్రభుత్వం పదివేలు పౌండ్లు మిచ్చిన సందర్భంలో సంఘాధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, న్యూఢిల్లీలోని సోవియెట్ శిశువైద్య కేంద్రాధిపతి ప్రొఫెసర్ మత్వియెవ్.

## "అణుశక్తి రంగంలో ఇండియా సాధించిన అభివృద్ధి గణనీయం"

### —లోకసభలో శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

అణుశక్తి అభివృద్ధి విషయంలో ఇండియా మొత్తంమీద గణనీయమైన కృషి చేసిందని, భవిష్యత్తులో మరింత పురోభివృద్ధిని సాధించగలదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ఉద్ఘాటించారు.

అణుశక్తిని అభివృద్ధి పరచి, ఇండియా ప్రజల శ్రేయస్సుకు వినియోగించడానికై వుద్దేశించిన బిల్లుపై ఆయన మాట్లాడుతూ ట్రాంబేలోని అణుశక్తి కేంద్రం, గత కొద్ది సంవత్సరాలలోను గొప్పగా అభివృద్ధి చెందినదని, మనం ఇప్పుడు అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్ప నున్నామని అన్నారు.

అణుశక్తికి సంబంధించిన కార్య కలాపాలన్నింటినీ అణుమాయిషీ జరపడానికి తగిన శాసనం అవసరమని, సభ ముందున్న ప్రస్తుత బిల్లు అందుకు వుద్దేశించినదని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు.

ఈ బిల్లు వివాదాస్పదమైనది కాదని, అతిత్వరగా ఆమోదింపబడవలసి, అందుచేత దీనిని ప్రజాభిప్రాయ సేకరణకు, సెలక్టు కమిటీకి పంపాలన్న సూచనలు తనకు ఆమోద యోగ్యమైనవి కావని ఆయన అన్నారు.

అణుశక్తి రంగంలో ప్రపంచ మంతటా వస్తున్న అనేక మార్పుల దృష్ట్యా 1948 లో సభ ఆమోదించిన బిల్లు పాతదై పోయిందని ఆయన పేర్కొన్నారు.

రేడియో ధార్మికశక్తిగల పదార్థాల విషయంలో నిబంధనలను రూపొందించే హక్కు అణుశక్తి సంఘానికి కల్పించడం ఈ బిల్లులో ప్రధాన విషయమని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఎటువంటి విపత్కర సంఘటనలు జరగకుండా గట్టి నిబంధనలు రూపొందించడం అవసరమని ఆయన అన్నారు.

సభ కార్యక్రమాలకు సంబంధించిన 69వ నిబంధనకు అనుగుణ్యంగా చేసినందున ఈ బిల్లుపై తర్జ జరగిరాదని శ్రీ హెచ్. వి. కామత్ లేవదీసిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను స్పీకర్ శ్రీ హుకుంసింగ్ త్రోసిపుచ్చారు.

69 వ సూత్రం ప్రకారం వ్యయానికి సంబంధించిన ఏ బిల్లు అయినా దాని అంచనాలను తెలియజేయాలని, ప్రస్తుత విషయంలో ఆవివరాలు తెలుపలేదని శ్రీ కామత్ అన్నారు

వ్యయం అంచనా చేయడం సౌకర్యమైనప్పుడేఆవివరాలను ప్రభుత్వం తెలియజేయవలసి వుంటుందని, ప్రస్తుతబిల్లు విషయంలో ఇది సాధ్యంకాదని, ఆ విషయాన్ని అర్థిక వివరాల మెమొరాండంలో తెలియజేయడం జరిగిందని న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్ వివరించారు.

శ్రీ సేన్ అభిప్రాయాన్ని స్పీకర్ బలపరుస్తూ, 69 వ నిబంధనను ఉల్లంఘించడం జరగలేదని అన్నారు.

### రాజస్థాన్‌లో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు

రాజస్థాన్‌లోని కోట సమీపంలోవున్న ప్రతాప్ సాగర్‌వద్ద 200 మెగావాట్ల శక్తిగల అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది

లోకసభలో అణుశక్తి బిల్లుపై చర్చకు ప్రధానమంత్రి తరపున న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్ సమాధానమిస్తూ ఈ విషయాన్ని ప్రకటించారు.

మద్రాసు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి ముదలియార్ ఆగస్టు 18వ తేదీన అక్లాండ్‌నుంచి విమానంలో తిరిగివచ్చినట్టు మద్రాసు వార్త.

## ఉత్తర కటాంగాలో షోంబే సేనల సమీకరణ

లియోపాల్డ్‌విల్, ఆగస్టు 20—కటాంగా సేనలకు, కేంద్ర ప్రభుత్వం సేనలకు మధ్య ఇటీవల పోరాటం జరిగిన ఉత్తర కటాంగా ప్రాంతంలో ప్రెసిడెంట్ షోంబే తన బలాలను పెద్ద ఎత్తున సమీకరిస్తున్నట్టు సమితి ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఇటీవల జరిగిన సంఘర్షణలో షోంబే బలాలు కటాంగాకు నైఋతి దిశగా వున్న కిటెంగె పట్టణాన్ని వశపరచుకొన్నవని, రామనానుంచి ఆ పట్టణానికి ఆగస్టు పన్నెండు, పదిహేను తేదీల మధ్య మూడు రైళ్ళలో కటాంగా సేనలను, ఆయుధాలను పంపేశారని ఆయన తెలిపారు.

## అణ్వాస్త్రాల ఉత్పత్తి

### 21 దేశాలు జరుపబోవని ఉథాంట్ దర్యాప్తు వల్ల వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20— అణ్వాస్త్రాలను ఉత్పత్తి చేయడం గాని, ఇతరుల నుంచి స్వాధీనం చేసుకొనడం గాని జరపబోమని అని తేని 21 సమితి సభ్యదేశాలు హామీనివ్వడానికి సిద్ధంగా వున్నాయి.

మరి 13 దేశాలు అణ్వాస్త్రాలను దిగుమతి చేసుకొనడానికి సంకల్పించాయి. సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం రీత్యా తాత్కాలిక ప్రధాన కార్యదర్శి జరిపిన దర్యాప్తు వల్ల ఈ విషయాలు తెలియవచ్చినవని ఇండియా విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న లోకసభలో తెలియజేశారు.

వచ్చే నెలలో జరిగిగే నిరాయుధీకరణ సభలో ఈ విషయాలను పరిశీస్తారని ఆమె అన్నారు.

## "కాశ్మీర్ విమోచన"

### పాకిస్తాన్‌లో వలంటీర్ల సమీకరణ జరుగుతున్నదట

జమ్మూ, ఆగస్టు 20—"కాశ్మీర్ విమోచన ఉద్యమం"కోసం పాకిస్తాన్‌లో వలంటీర్లను సమీకరిస్తున్నట్టు సరిహద్దుల అవతలనుంచి వచ్చిన వార్తలు తెలియజేస్తున్నవి.

ఈ వలంటీర్లకు గెరిల్లాయుద్ధంలో శిక్షణ నివ్వడానికి సయాల్‌కోట జిల్లాలో ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు. ఈ శిక్షణ కార్యక్రమాలను నైపుణ్యోద్యోగులు నిర్వహిస్తున్నట్టుకూడా ఈవార్తలు వెల్లడించాయి.

## బియ్యం రవాణాపై నిర్బంధాల తొలగింపు

### ప్రస్తుతానికి సాధ్యంకాదని లోకసభలో ఆహారమంత్రి శ్రీ పాటిల్ ప్రకటన

### వ్యవసాయోత్పత్తుల విషయంలో తృతీయ ప్రణాళిక లక్ష్యాలను సాధించగలమని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

బియ్యాన్ని ఒక మండలంనుంచి మరొక మండలానికి రవాణా చేయరాదని ప్రస్తుతం వున్న నిర్బంధాలను తొలగించే దశవరకు ఉత్పత్తి పెరగలేదని ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో చెప్పారు

బియ్యం ఉత్పత్తిలో దాదాపు స్వయం సమృద్ధి సాధించడంవల్ల బియ్యం రవాణాకు దేశం మొత్తాన్ని ఒకేమండలంగా పరిగణిస్తారా అని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నించగా శ్రీ పాటిల్ పైవిధంగా సమాధానమిచ్చారు

సభ్యుడు పేర్కొన్నమేరకు స్వయం సమృద్ధి సాధించబడలేదని మంత్రి వివరించారు.

శ్రీ విభూతి మిశ్రా ప్రశ్నకు సమాధానంగా ఆ నిర్బంధాలను ఎందువల్ల తొలగించలేదో ఆ కారణాలను ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ వివరించారు.

1960-61 లో బియ్యం ఉత్పత్తి 33 లక్షల టన్నుల వరకు పెరిగిందని, అయితే ఈ ఏడాదిలో 48 వేల టన్నులు తగ్గిందని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఉత్పత్తి గత ఏడాది స్థాయిలో వుంటే ఈ నిర్బంధాల సడలింపును గురించి పరిశీలనంగలమని శ్రీ థామస్ పేర్కొన్నారు.

బియ్యంరవాణాపై నిర్బంధాల వల్లనే తూర్పు మండలంలోని పశ్చిమ బెంగాల్‌లో గత కొద్ది మాసాలుగా ధరలు పెరిగిపోతున్నవని ప్రభుత్వం గమనించిందా అని శ్రీ ఎస్. హన్నద ప్రశ్నించారు.

ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో తూర్పు మండలాన్ని ఏర్పాటు చేసిన తర్వాతనే పశ్చిమ బెంగాల్‌లో ఆహార పరిస్థితి సంతృప్తికరంగా వుందని ఉపమంత్రి సమాధానమిచ్చారు.

పశ్చిమ బెంగాల్‌లో ఆహార పరిస్థితి మెరుగు పడుతుండగా ఒరిస్సాలో ఆహార పదార్థాల కొరత ఏర్పడడం వల్ల ఆరాష్ట్రానికి ప్రభుత్వం అమెరికా బియ్యాన్ని సరఫరా చేయడం వాస్తవం కాదా అని శ్రీ ద్వివేది ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలను కూడా చేర్చి నిస్తృత మండలం ఏర్పాటు చేయవలెనని జరస్సా కోరిందని శ్రీ థామస్ సమాధానమిచ్చారు ఒరిస్సాలో బియ్యం కొనుగోలు ధర పెరిగిన మాట వాస్తవమేనని ఆయన చెప్పారు.

బియ్యం రవాణాపై నిర్బంధాలను తొలగించడం ధరల స్థిరీకరణకు తోడ్పడదా? అని శ్రీ సి. వెంకట సుబ్బయ్య ప్రశ్నించారు. ఈ నిర్బంధాలను తొలగించినప్పుడు అన్ని మండలాలను రద్దు చేయవలెనన్న దృష్ట్యా నిస్తృత మండలాలను ఏర్పాటు చేయడం ప్రభుత్వ విధానమని శ్రీ థామస్ జవాబు చెప్పారు

ఈ నిబంధనలను తొలగించక పోవడానికి, ట్యాగన్‌ల కొరత మరొక కారణమని శ్రీ తిరుమలరావు ప్రశ్నకు ఉపమంత్రి సమాధానమిచ్చారు.

బియ్యం, ధాన్యం రవాణా విషయంలో మాత్రమే ఈ నిర్బంధాలు వున్నవని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ నిండే ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ పద్ధతివల్ల ప్రత్యేకమైన చిక్కులు ఉత్పన్నం కాలేదని కూడా ఆయన చెప్పారు.

### తృతీయ ప్రణాళికలో వ్యవసాయోత్పత్తులు

తృతీయ ప్రణాళిక మొదటి ఏడాదిలో కొన్నివ్యవసాయోత్పత్తుల లక్ష్యాల తగ్గుదలను గురించిన అనుబంధ ప్రశ్నలను శ్రీ పాటిల్ సమాధానమిస్తూ తృతీయ ప్రణాళిక ముగిసే నాటికి పదికోట్ల టన్నుల మేరకు వ్యవసాయోత్పత్తులను పెంచడం సాధ్యమేనని అన్నారు.

వ్యవసాయోత్పత్తులను ఏడాదికి ఒకసారి అంచనా వేయరాదని, ఒక ఏడాదిలో ఉత్పత్తి తగ్గవచ్చునని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళిక పథకాన్ని అనుసరించి వ్యవసాయోత్పత్తి ఏడాదికి నూటికి ఆరువంతులు పెరగవలసివుందని అయితే 1961-62 వ సంవత్సరంలో ఉత్పత్తి నూటికి 1.6 వంతులు మాత్రమే పెరిగిందని స్టేట్ మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ తెలియజేశారు.

వాతావరణ పరిస్థితులు అనుకూలించనందువల్ల, సకాలంలో వర్షాలు కురియనందువల్ల కొన్ని పంటలు దెబ్బతిన్నవని ఆయన అన్నారు.

అవసరమైన ఎరువులు దేశంలో ఉత్పత్తి కానంతకాలం ఎరువులను దిగుమతి చేసుకొనవలసి వుంటుందని శ్రీ పాటిల్ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

వ్యవసాయోత్పత్తులను, మరింత పెంచడానికి తృతీయ ప్రణాళిక మిగిలిన సంవత్సరాలలో మైనర్ ఇరిగేషన్, భూసార పరిరక్షణ పథకాలను త్వరిత గతిని అమలుపరచవలెనని ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీమతి రేణుకారే ప్రశ్నకు డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ సమాధానమిచ్చారు.

రసాయనిక ఎరువుల సరఫరా కూడా క్రమక్రమేణా పెరుగుతున్నదని ఆయన అన్నారు.

(మిగతా 6 వ పేజీలో)

## భారత గగన పరిధిని అతిక్రమిస్తున్న విమానాలు

### కూల్చివేయడం ప్రభుత్వ విధానం కాదని రాజ్యసభలో రక్షణమంత్రి మీనన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

భారత గగన పరిధిని అతిక్రమిస్తున్న విమానాలపై దాడి చేయడం ప్రభుత్వ విధానం కాదని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు రాజ్యసభలో చెప్పారు

తమ విమానం భారత గగన పరిధిని అతిక్రమిస్తే ఇండియా కూల్చివేయవచ్చునని కొంతకాలంక్రితం చైనా చేసిన "సవాలు"ను ప్రభుత్వం ఎందువల్ల ఎదుర్కొనదు అని శ్రీ వాజ్‌పాయి ప్రశ్నించగా తనకు జ్ఞాపకం వున్నంతవరకు లడఖ్ ప్రాంతంలో విమానాలకు సంబంధించి చైనా ప్రతిస్పందించి ఆ విధంగా చెప్పలేదని శ్రీ మీనన్ జవాబు చెప్పారు.

ఏ సందర్భంలోనైనా ఆకాశంలో విమానాలను కూల్చడం ప్రభుత్వ విధానంకాదని ఆయన వివరించారు.

అంతకుముందు రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవాన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ భారత గగన పరిధిని అతిక్రమించినందుకు చైనాకు ఇండియా ఆక్షేపణ తెలియజేసిందని తెలియజేశారు. జులై 7 వ తేదీన లడఖ్ ప్రాంతంలో చైనా విమానం భారత గగన పరిధిని అతిక్రమించినందుకు ప్రభుత్వం పెకింగ్‌కు ఆక్షేపణ తెలియజేసిందని ఆయన అన్నారు.

భారత గగన పరిధిని తరుచుగా అతిక్రమిస్తున్నందుకు ఆక్షేపణతో పాటు భారత ప్రభుత్వం ఇతర చర్య తీసుకొన్నదా అని శ్రీ వాజ్‌పాయి ప్రశ్నించారు.

దౌత్యమార్గాలద్వారా ఆక్షేపణ తెలియజేయడం ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు. అయితే ఈ విమానాలు మన భూభాగంలోకి 18 మైళ్ళు వచ్చినవని, దానిపై మనము ఏదైనా చర్య తీసుకొన్నా అసలికి అది తన భూభాగంలోకి వెళ్ళివుండేదని ఆయన అన్నారు.

అవి "మిగ్" విమానాలేనా అని శ్రీ పి. డి. పాండే ప్రశ్నించారు. ఆ విమానాలు 40 వేల అడుగుల ఎత్తున ఎగిరినవని, అందువల్ల వాటిని గుర్తించడం చాలా కష్టమని శ్రీ మీనన్ తెలియజేశారు

గత మే 1 వ తేదీనుంచి జులై 31 వ తేదీవరకు ఇండియా నుంచి 25 మంది చైనీయులను బహిష్కరించడం జరిగిందని హోం వ్యవహారాలశాఖలో మంత్రి శ్రీ నాథర్ శ్రీ దార్గవా ప్రశ్నకు సమాధానమిచ్చారు.

## మిగ్ విమానాల కొనుగోలు సమస్య

### మాస్కో వెళ్లిన ప్రతినిధివర్గం నుంచి నివేదిక ఏదీ అందలేదని శ్రీ కృష్ణమీనన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

మిగ్ విమానాల కొనుగోలు ప్రతిపాదన సందర్భంగా ప్రస్తుతం మాస్కోలోవున్న ఇండియా ప్రతినిధివర్గంనుంచి ప్రభుత్వానికి తాత్కాలిక నివేదిక ఏదీ అందలేదని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు

ఇందుకు సంబంధించిన సమాచారమంతా సేకరించబడిన తరువాత, బ్రిటన్, రష్యాలు సంతకాలు చేసిన ప్రతినిధి వర్గాల నివేదికలను పరిశీలించిన మీదట ప్రభుత్వం ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకొంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

శ్రీ ఎ. బి. వాజ్‌పాయి అడిగిన ప్రశ్నకు శ్రీ మీనన్ సమాధానమిస్తూ, బ్రిటన్ సంతకం చేసిన అధికారుల ప్రతినిధివర్గం తన నివేదికను సమర్పించిందని తెలియజేశారు.

సోవియెట్ యూనియన్ వెళ్ళిన ప్రతినిధివర్గం నివేదిక ఆ ప్రతినిధివర్గం తిరిగి వచ్చిన తరువాతనే అందుతుందని రక్షణ మంత్రి పేర్కొన్నారు.

## లోకంతీరు



"స్వాతంత్ర్యం వచ్చింది అంటాడు కాని, నాకు మాత్రం దేనికటికీ లాగే వుందట్రా!"

1962 ఆగస్టు 21 మంగళవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
శ్రావణ బహుళ షష్ఠి
షష్ఠి : ఉ॥ 6-05
సప్తమి : తె॥ 4-44
భరణి : రా॥ 12-36
వర్జ్యం: ప॥ 11-01 నుంచి 12-32వరకు

* * *

1962 ఆగస్టు 22 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
శ్రావణ బహుళ అష్టమి
అష్టమి : తె॥ 3-18
కృత్తిక : రా॥ 11-49
వర్జ్యం: ప॥ 1-12 నుంచి 2-45 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

## కృశ్చెవ్ సూచన

లావోస్ సమస్య పరిష్కారం కాలేదా? పశ్చిమ ఇరియన్ వివాదం తొలగలేదా? బెర్లిన్ విషయంలో కూడా తగవును ఎందుకు త్రెంచుకోరాదని సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చెవ్ నిన్న మాస్కోలో ప్రశ్నించారు.

నిజమే! కొన్నేళ్లుగా చిక్కుపెడుతున్న లావోస్, పశ్చిమ ఇరియన్ సమస్యలు అన్ని పక్షాలకు సంతృప్తికరంగా ఈ మధ్యనే పరిష్కారమైనాయి. దీని తర్వాత బెర్లిన్ సమస్య మాత్రమే అపరిష్కృతంగా ఎందుకు మిగలవలెనన్న ప్రశ్న సహజంగానే ఉదయిస్తుంది.

అది చిన్న వివాదమైనా, పెద్దదైనా, వివాదపడుతున్న వారి మధ్య రాయబారాలకు ఒక ప్రాతిపదిక కుదరాలి. లేకపోతే పరిష్కారం సాధ్యం కాదు. అలీనరాజ్యంగా లావోస్‌ను గుర్తించడానికి ప్రాక్పశ్చిమ కూటాలు సమ్మతించాయి. కనుకనే, లావోస్ సమస్యకు పరిష్కార మార్గం కనబడింది. పశ్చిమ ఇరియన్ నుంచి వైదొలగడానికి హాలెండ్ అంగీకరించింది కనుకనే, దాని భవిష్యత్తు విషయమై ఒడంబడిక కుదిరింది. బెర్లిన్‌కు సంబంధించినంత వరకు ఇట్టి ప్రాతిపదిక లేనందునే ఎంతకాలంగా చర్చలు జరుగుతున్నా, ఏ స్థాయిలో అవి జరుగుతున్నా, ఫలితం పూజ్య మౌతున్నది.

రెండు జర్మనీలు, రెండు బెర్లిన్ నగరాలు: ఈ ప్రాతిపదికపై తప్ప సమస్యా పరిష్కారానికి సోవియెట్ యూనియన్ సమ్మతించడం లేదు. ఈ విభజన సూత్రం పాశ్చాత్య రాజ్యాలకు మనస్కరించడం లేదు. ఉభయ పక్షాల దృక్పథంలో ఇంతగా వైరుధ్యం కానవస్తున్నప్పుడు వివాద పరిష్కారం సాధ్యమా?

ఒక దేశ విభజన ఎంత బాధాకరమైనా, విభజన ప్రాతిపదికపై తప్ప పరిష్కారం సాధ్యంకాని పరిస్థితు లేర్పడవచ్చు. మన దేశంలో నే 1947 లో ఇట్టి పరిస్థితు లేర్పడలేదా? తర్వాత కొరియాలో, ఇండో-చైనాలో ఇంతే జరగలేదా? జర్మనీ విషయంలోను, బెర్లిన్ విషయంలోను విభజన అనివార్యమని పాశ్చాత్య రాజ్యాలు మరి గుర్తించక తప్పదు.

విభజన అనివార్యమని గుర్తిస్తే, పశ్చిమ బెర్లిన్ రక్షణ విషయమై హామీల ప్రసక్తి వస్తుంది. సోవియెట్ ప్రధాని నిన్నటి తన మాస్కో ప్రసంగంలో ఈ విషయమై ఒక సూచన చేశారు. బయటి ప్రపంచంతో పశ్చిమ బెర్లిన్‌కు రాకపోకల సౌకర్యాలను పదిల పరచడానికి, పశ్చిమ బెర్లిన్ పౌరులు తమ ఆర్థిక, సాంఘిక, రాజకీయ వ్యవస్థలను పరిరక్షించుకొనడానికి వీలుగా అక్కడ ఐక్యరాజ్యసమితి యాజమాన్యాన ఆలీనరాజ్యాల సైన్యాలను కొంతకాలంపాటు నిలపవచ్చునన్నదే ఈ సూచన.

కొత్త సూచన కాదని దీన్ని త్రోసిపుచ్చడం విజ్ఞత కాబోదు. పశ్చిమ జర్మనీ ప్రభుత్వ నాయకులకు పరిపూర్ణంగా సంతృప్తికరమైన పద్ధతిపై వివాద పరిష్కారం ఎన్నటికీ జరగబోదు. నిన్న సోవియెట్ ప్రధాని చేసిన సూచనను తిరస్కరించక, దాని విషయంలో సందేహాలుంటే, వివరణ కోరడం సముచితం కాగలదు. లేదా, పశ్చిమ బెర్లిన్ భద్రత విషయమై ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను చేయవచ్చు. అంతే తప్ప, "తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు" వైఖరి పాశ్చాత్య రాజ్యాలకు తగదు.

## గ్రామీణ నీటి సరఫరా పథకాలు

### అమలు విషయమై లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20—నేడు లోకసభలో శ్రీ హెచ్. సి. మాథుర్ అడిగిన ప్రశ్నకు ఆరోగ్యమంత్రిణి డాక్టర్ సుశీల నయ్యర్ సమాధానమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యాలను కల్పించే నిమిత్తం గొట్టపు బావుల ఇరిగేషన్ స్కీములను వినియోగించడానికగల అవకాశాల గురించి ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖతో సంప్రతింపులు జరపడంద్వారా పరిశీలిస్తున్నట్టు తెలియజేశారు.

పెట్రోల్ అన్వేషణకై త్రవ్విన బావులలో కృషివిషయంకాగా గనుల, ఇంధనం మంత్రిత్వశాఖ వారు విడిచిపెట్టిన వాటిని కూడా మంచినీటి సరఫరాకు వినియోగం చేయడానికై గల అవకాశాలను పరిశీలిస్తున్నట్టు డాక్టర్ సుశీలనయ్యర్ ప్రకటించారు.

ప్రణాళికలో చేర్చబడిన గ్రామీణ నీటి సరఫరా పథకాలకు చాలినంత సొమ్మును కేటాయించని కారణంగా వాటిని అమలు పరచే నిమిత్తం ప్రభుత్వం తీసికొంటున్న ప్రత్యేక చర్యలను గురించి తెలియజేయాలని శ్రీ హెచ్. సి. మాథుర్ అడిగారు.

ఈ పథకాలకు చాలినంత పెట్టుబడిని కేటాయించని విషయం నిజమేనని డాక్టర్ సుశీలనయ్యర్ అంగీకరించారు.

ప్రణాళిక పథకాలను నిర్వహించే నిమిత్తం సమస్త చర్యలను తీసికొంటున్నట్టు ఆమె చెప్పారు.

## టికా-టిప్పణి

### కన్నీటి తుడుపు

విజయవాడలోని వారేకాదు. చుట్టుప్రక్కల వూళ్లవారుకూడ ఇకనుంచి "విధి భారతి" కార్యక్రమాలను స్పష్టంగావినవచ్చు. హైదరాబాదులో 50 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్, కడపలో ఇరవై కిలోవాట్లతోను, విశాఖపట్నంలో పది కిలోవాట్లతోను రిలే కేంద్రాలు త్వరలో రాబోతున్నాయి.

మంచిదే! ఇంతమాత్రమైనా, ఇంత కాలానికైనా తెలుగువారికి రేడియో సౌకర్యాలు కలుగుతున్నందుకు సంతోషించవలసిందే.

కాని, ఆంధ్రప్రదేశ్ వైశాల్యాన్నిగాని, జనాభానుగాని దృష్టిలోపెట్టుకుని ఇతర ప్రాంతాలతో పోల్చిచూస్తే ఈ సౌకర్యాలు ఏపాటి? కనీసం మద్రాసు రాష్ట్రం పాటిగానైనా బ్రాడ్‌కాస్టింగ్ సదుపాయాలకు మనం నోచుకోలేదా? తిరుచిలోనే 50 కిలోవాట్ల కేంద్రం వుండగా, మద్రాసులో చిన్న చిన్న వాటికి కోడు నూరు కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ సయితం వున్నది.

మరి విజయవాడకు మాత్రం నూరు కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ ఎందు కివ్వరాదు? కనీసం విజయవాడ కేంద్రం శక్తిని 50 కిలోవాట్లకైనా ఎందుకు పెంచరాదు?

విజయవాడ చుట్టుప్రక్కల ఇరవై, ముప్పయి మైళ్ళ ప్రాంతానికంటె ఎక్కువ దూరం ప్రసరించని ఒక కిలోవాట్ ట్రాన్స్‌మిటర్‌ను కొత్తగా నెలకొల్పడమే చాలునా? కొత్తగా రెండు రిలే స్టేషన్లు మాత్రమే చాలునా?

బహుజనులకు సుఖాన్ని, హితాన్ని కల్పించడమనే ఆదర్శానికి ఇది అనుగుణంగానే వున్నదా? లేక, ఆంధ్రులు అల్ప సంతోషులనే భావమే దీనికి కారణమా?

★

### పాక్ వలంటీర్లు

కాశ్మీర్ "విమోచన"కు అబ్దుల్ ఖయ్యూం ఖాన్ వలంటీర్లను సేకరిస్తున్నారట. ఈ సేకరణలో ఆతనికి పాకిస్తాన్ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తున్నదట. ఈ వలంటీర్లకు గెరిల్లా యుద్ధపద్ధతులు నేర్పుతారట.

ఇండియాలో అంతర్భాగమైన కాశ్మీర్‌పై దాడి జరపడం అంటే, ఇండియాపై దాడి జరిపినట్టే. వలంటీర్లు అని పేరుపెట్టి పాకిస్తాన్ తన పౌరులను పంపించినా, సైనికులను ఉసికొల్పినా, అది ఉభయదేశాల మధ్య యుద్ధంగానే పరిణమిస్తుంది.

సైనిక మార్గాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించదలచుకుంటే గోవా వలె కాశ్మీర్ కూడా పూర్తిగా ఇండియాలో ఎన్నడో లీనమై వుండేది. మొన్న శ్రీ కృష్ణమీనన్ చెప్పినట్టు ఆ మార్గం ఇష్టం లేకనే ఇండియా సమితికి ఫిర్యాదు చేసింది.

కాశ్మీర్‌ను ఎంత త్వరగా వాశీ చేస్తే అంత మంచిదని శ్రీ కృష్ణమీనన్ చేసిన హెచ్చరికను పాకిస్తాన్ ఇప్పుడైనా పాటించడం మంచిది.

★

### నిజాయితీ

మొక్కయి వంగనిది మానై వంగుతుందా అని ఒక సామెత. చిన్నతనంలోనే నీతి, నిజాయితీ అలవడనివారికి పెద్దవారైన తరువాత అవి ఒక్కసారిగా కలుగుతాయా?

నూజివీడు పంచాయతీ సమితివారు ప్రైమరీ స్కూలు పిల్లలలో నిజాయితీ పెంపొందించడం కోసం ఒక కొత్త పద్ధతి ప్రవేశపెట్టారు. ఈ పద్ధతి ప్రకారం వస్తువులను అంగడిలోవుంచి వాటి ధరలను వాటిపైనే వ్రాసిపెడతారు. పిల్లలు తమకు కావలసిన వస్తువులను తామే తీసుకొని డబ్బును అక్కడి పెట్టెలో వేసిపోతారు. అజమాయిషీ ఏర్పాటు లేవీ వుండవు.

ఇది కొన్ని పాశ్చాత్య దేశాలలో తరతరాలుగా వస్తున్న పద్ధతి; ఇకనైనా మన దేశంలో అమలులోకి రావలసిన పద్ధతి.

అన్ని విదేశాలలో రోడ్ల ప్రక్కన వార్తాపత్రికలు కొట్టిపెట్టి వుంటాయి. కావలసిన వారు ప్రక్కనే వున్న డబ్బాలో డబ్బు పడవేసి ఒక పత్రిక తీసుకుపోతారు. డబ్బు పడవేయకపోయినా అడిగేవారెవ రుండరు. కాని ఎవ్వరూ ఆ పాడుపని చేయరు.

అంగళ్లలో ఎవరికి కావలసిన వస్తువులను వారే ఎంచి తీసుకుని క్యాషియర్‌కు వెల చెల్లిస్తారు. ఎవ్వరు చూడకుండా రెండు చిన్న వస్తువులను జేబులో వేసుకున్నా వేసుకోవచ్చు. కాని, అల్లా జరగదు, జరిగితే ఆ వర్తక ఎప్పుడో పోతుంది.

ఆ దేశాలలో ప్రజలు భాగ్యవంతులు కావడం దీనికి కారణమా? కావచ్చు. కాని అంతకంటే, వారిలో నిజాయితీ, పరస్పర విశ్వాసం ముఖ్య కారణాలు. మనం అవతలి వాడిని విశ్వసించి నప్పుడే వాడు మనల్ని విశ్వసిస్తాడు.

నూజివీడు పంచాయతీ సమితి చేస్తున్న ఆదర్శ ప్రయోగం సఫలమవుతుందని, ఇతర సమితులు దాన్ని అనుసరిస్తాయని ఆశిద్దాము.

## కేరళ కాంగ్రెసులో సామరస్య సాధన

### పి. సి. సి. సమావేశంలో తీర్మానం ఆమోదం

ఎర్నాకుళం, ఆగస్టు 19—కేరళ రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా పార్టీలోని విభేదాలకు స్వస్తి చెప్పి, సంస్థను మరింత పటిష్ఠం చేయడానికి సమైక్య కృషి జరపాలని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నేడు నిశ్చయించింది.

నేటి ఉదయం ఇక్కడ జరిగిన కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యుల సమావేశం, పార్టీలోని ప్రస్తుత ప్రతిష్టంభనను తొలగించడానికి తగు మార్గాలను సూచిస్తూ కార్యవర్గం ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించింది.

## సాంస్కృతిక సంస్థల భవన నిర్మాణం

### భారత ప్రభుత్వంచే గ్రాంటులు

హైదరాబాద్, ఆగస్టు 20 — సాంస్కృతిక సంస్థలకు భవన నిర్మాణాల నిమిత్తం భారత ప్రభుత్వం మంజూరు చేస్తున్న గ్రాంటుల పథకం 1962-63 సంవత్సరంలో కూడ కొనసాగుతున్నది.

యూనివర్శిటీలు నిర్వహించే సంస్థలు, పబ్లిక్ లైబ్రరీలు మినహాయించి, సాహిత్యము, లలితకళలు, నృత్య, నాటక, సంగీత కళారంగాలలో నిర్వహించబడుతున్న సాంస్కృతిక సంస్థలకు ఈ గ్రాంటులు ఇవ్వబడతాయి.

అందుచేత ఈ గ్రాంటులు పొందగోరు వారు తమ దరఖాస్తులను జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్‌కు పంపవలెను.

నాల్గవ పెట్రోల్ శుద్ధి కర్మాగారాన్ని కొచ్చిన్‌లో పబ్లిక్ రంగంలో ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తీర్మానించినట్టు వార్తాకథనం వార్త.

## అమెరికాలో నాల్గు వారాలు

# టెక్సాస్-పచ్చిక బీడులు, పెట్రోల్ బావులు

శ్రీ నండూరి రామమోహనరావు (అసిస్టెంట్ ఎడిటర్, "ఆంధ్రజ్యోతి")

### 4

టెక్సాస్ పేరు చెప్పగానే, దాదాపు 150 ఏళ్ళపాటు తూర్పు రాష్ట్రాలనుంచి అమెరికనులు వచ్చిమారికి సాగించిన సాహస యాత్రలు, రెడ్ ఇండియన్లను తరిమివేస్తూ వేలాదిమైళ్ళ భూమిని ఆక్రమించుకుంటూ, బంగారంకోసం అన్వేషిస్తూ, పచ్చిక బీడులను, వర్షాలను, పట్టణాలను రాష్ట్రాలను స్థాపిస్తూ సృష్టించిన చరిత్ర అంతా జ్ఞాపకం వస్తుంది. వైల్డ్‌వెస్ట్ నవలలలో చదివిన, హాలివుడ్ సినీమాలలో చూసిన దృశ్యాలన్నీ కళ్ళకు కడతాయి. అమెరికన్ రాష్ట్రాలలోకల్లా కాలిఫోర్నియా తరవాత టెక్సాస్ రాష్ట్రానికే ఏదో "రొమాన్స్" వున్నది.

ఈ రాష్ట్రం పచ్చిక బీడులకు, పశుపోషణకు, పెట్రోల్ గనులకు, కోటీశ్వరులకు, "కౌబాయ్"లకు ప్రసిద్ధి కెక్కినది, చాలా పెద్ద రాష్ట్రం. ఒక్క జనాభాలో తప్పిస్తే, మిగతావన్నీ భారీ ఎత్తునేవుంటాయి. ఒక్కొక్క పశుక్షేత్రం కొన్ని వేల ఎకరాలు వుంటుంది. మనుషులు, వారు సంపాదించే డబ్బు, ఖర్చుచేసే డబ్బు, తినే తిండి అన్నీ భారీ ఎత్తునే.

హ్యూస్టన్ టెక్సాస్‌కు ముఖ్యపట్టణం కాదుగాని, ముఖ్యపట్టణమైన ఓస్టిన్ కంటే పెద్దది. నిజానికి దక్షిణ రాష్ట్రాల కిల్లా ఇదే పెద్ద పట్టణ మంటారు. జనాభా 12 లక్షలు. ప్రధానంగా వ్యాపార కేంద్రం. న్యూయార్కు తరవాత పెద్ద రేవు పట్టణం కూడా ఇదే. న్యూయార్కును ఆనుకరిస్తూ ఆకాశ భవనాలను కూడా ఇప్పు డిప్పుడే కట్టుకుంటున్నది.

పట్టణాన్ని మ్యాపులో చూస్తే దరిదాపులలో ఎక్కడా సముద్రం కనిపించలేదు. మరి రేవు పట్టణ మెలా అయిందా అని విచారింతగా, హ్యూస్టన్ నుంచి 50 మైళ్ళ పొడవున మెక్సికో అఖాతానికి కలుపుతూ ఒక కాలువ వుందని తెలిసింది. హార్బరు అధికారులు మమ్మల్ని రేవులోకి తీసుకువెళ్ళి వివిధ దేశాల నౌకలను, సరుకులను నిల్వచేసే గిడ్డంగులను చూపించారు. ఇక్కడినుంచి ముఖ్యంగా పెట్రోలు, ధాన్యం, ప్రత్తి మొదలైన వాటి ఎగుమతి వ్యాపారం జరుగుతుంది. గత సంవత్సరం దాదాపు ఆరువేలట్ల టన్నుల సరుకులను ఇక్కడినుంచి ఎగుమతి చేశారట.

ఆ తరువాత "యాట్" అనబడేరకం పడవలో ఎక్కి మేము సముద్రపు కాలువలో చాలదూరం తిరిగాము.

### పశుక్షేత్రం

హ్యూస్టన్‌లోవుండగా మేముచూసినవాటిలో ముఖ్యమైనది పశుక్షేత్రం. దీన్ని అమెరికాలో "రాంచ్" అంటారు. మేము చూసిన రాంచ్ యజమాని పేరు రాబర్ట్ ఇ. స్మిత్. బాబ్ స్మిత్ అనే పేరుతో ఆతడు టెక్సాస్‌లో సుప్రసిద్ధుడు. దీనికి కారణం ఆతడు కోటీశ్వరుడు కావడమేకాదు; చాలా చిత్రమైన వ్యక్తి. ఆతని ప్రధానవృత్తి పశువుల పెంపకం కాదు, పెట్రోలు వ్యాపారం. టెక్సాస్‌లోకల్లా పెద్ద పెట్రోలు ఉత్పత్తిదారుడు. పశుక్షేత్రంకూడా చిన్నదికాదు. 4,800 ఎకరాల వైశాల్యం కలది. అందులో ఏడువందల పశువు లున్నాయి. వీటి నతడు శాస్త్రీయమైన పద్ధతులలో పెంచుతున్నాడు. వాటి నతడు ఇతర పశుక్షేత్రాలకు, పాడి కేంద్రాలకు ఎగుమతి చేస్తాడు. బాగా ముసలి వాటిని తప్ప కసాయి శాలలకు విక్రయించడు. ఒక్కొక్క ఆవు ఖరీదు రెండువేల డాలర్లు వుంటుందట. అంటే కాయకంటె ఎక్కువ ఖరీదు. అంబోతు ధర అయిదువేల డాలర్లు. ఆతనిభూమి ఎకరం 1500 డాలర్లు చేస్తుందట. కాని నెంటు భూమినికూడా ఇంతవరకు విక్రయించ లేదట. హ్యూస్టన్ నగరం అభివృద్ధి కాకుండా ఆతనిక్షేత్రం అడ్డుగా వున్నదని పూరిలో ఆతనిపై కక్ష లేకపోలేదు.

అక్కడ మాకు ఇండియా నుంచి, ఎప్పుడో దిగుమతి అయిన ఆవులు కూడా కనబడ్డాయి. వాటిలో ఒంగోలుజాతివే హెచ్చు. ఒక్కొక్కటి మహా వృషభ ప్రాయంగా వున్నది. ఈ పశువు లన్నిటికి తమ యజమాని ఎంత గుర్తో, ఆతనికి అవి అంతగుర్తు. పశుపోషణలో వారి శ్రద్ధచూస్తే ముగ్ధుడ వేసింది.

క్షేత్రం నిండా పచ్చిక ఒత్తుగా మొలిచి వుంది. నీటికై ఎక్కడికో పోనక్కరలేకుండా క్షేత్రంలోనే ఒక సరస్సు వుంది. సంతతధార కలిగిన నీటిబుగ్గద్వారా ఆనరస్సు ఎప్పుడూ సమృద్ధంగా వుంటుంది. అందులో మేము బోటు షికారు చేశాము. చేతనైన వారు కొందరు చేపలు పట్టారు.

అన్నిటికంటె మమ్మల్ని ఆకర్షించింది యజమాని బాబ్‌స్మిత్ వ్యక్తిత్వమే. ఆరడుగుల ఎత్తు పైబడిన వృద్ధుడైనా, శరీర దార్ఢ్యంలోను, ఉల్లాసంలోను యువకునికంటె మిన్నగా వున్నాడు. "హౌ డీ, హౌ డీ" (హౌడు యూ డూ అని అర్థం!) అని టెక్సాస్ పద్ధతిలో మాకు స్వాగతంచెప్పాడు ఛలోక్తిపై ఛలోక్తిచెప్పి తనువిరగబడి నవ్వి, మమ్మల్ని నవ్వించాడు. ఆనాడు మాకు అక్కడే విందు.

అన్ని అమెరికన్ పట్టణాలలో వలెనే హ్యూస్టన్‌లో కూడా నివాసగృహాలు ఊరి మధ్యకాక, చుట్టు ప్రక్కల వున్నాయి. దాదాపు అన్నీ రెండేసి అంతస్తుల యిళ్లు. పైన పెంకులు నేసినకప్పు, ఎర్ర ఇటుకలతో గోడలు, ఇంటిచుట్టూ చిన్నతోట. అందులో పూలమొక్కలు, పళ్ళచెట్లు. అన్ని యిళ్ళూ ఒకే పద్ధతిలో వరుసలుగా వున్నాయి. వ్యాపార భవనాలు, కార్యాలయాల పక్కనే నివాసగృహాల వాస్తుశిల్పంలో కూడా అందం కంటె ఉపయోగానికే ప్రాధాన్యం హెచ్చు.

### ఆతిథ్యం

ఒకనాడు మమ్మల్ని కొందరు గృహస్థులు భోజనాలకు ఆహ్వానించారు. నేను వెళ్ళిన గృహస్థు మిస్టర్ కోక్రన్, "హ్యూస్టన్ క్రానికిల్" అనే దినపత్రికలో ఆసోసియేట్ ఎడిటరు. ఆతని కార్యదర్శిని - పాతికేళ్ళయువతి మా హోటలుకు వచ్చి నన్ను కారులో తీసుకువెళ్ళింది. ముందు మ్యూజియం, సిటీహాలు, కౌంటీకోర్టు మొదలయినవి చూపించి, తరవాత కోక్రన్ యింటికి తీసుకువెళ్ళింది.

ఆ యిల్లు బయటనుంచి చూస్తే ఎంత చిన్నదిగా కనిపించిందో, లోపల అంత విశాలంగా వున్నట్టు కనబడింది. దీనికి కారణం అలంకరణ పద్ధతిలోనే వుందనుకుంటాను. ఏ వస్తువు ఎక్కడ వుండాలో అక్కడ పొందికగా అమర్చినప్పుడు ఎంత చిన్నయింటినైనా సౌకర్యంగా తీర్చి దిద్దుకోవచ్చు.

కోక్రన్ యింటివెనుక నాలుగైదు ఇళ్ళవారికి కలిపి ఒక ప్రైవేట్ సరస్సు వున్నది. ముందు ఆ సరస్సులో "కేనో" పడవలో విహరించి, తరవాత భోజనానికి సిద్ధమయ్యాము. కోక్రన్ నలుగు రైదుగురు తన స్నేహితులను, వారి భార్యలనుకూడా విందుకు పిలిచాడు. వారందరూ రథయితలే, పత్రికా రథయితలే. అప్పటివరకు అధికారులతో జరిగిన గోష్ఠులలో ప్రశ్న లడగడం మా వంతుకాగా, ఇప్పుడు జవాబులు చెప్పడం నావంతు అయింది.

ఇండియాను గురించి మామూలు అమెరికన్ పౌరులకే కాదు, పత్రికలలో పనిచేసే వారికి కూడా ఎంత తక్కువ తెలుసో నాకానాడు అర్థమైంది. అట్లాంటిలో ఇండియా మ్యాపు చూపించి అనేకవివరాలు వారికి చెప్పవలసి వచ్చింది. ఇండియా అంటే ఒకప్పుడు అమెరికనులకు గాంధీ అని అర్థం; తరువాత నెహ్రూ; ఇప్పుడు కృష్ణమీనన్.

ఆనాడు కోక్రన్ దంపతులు, వారి పిల్లలు, గాంధీ భక్తురాలయిన కోక్రన్ వృద్ధజనని చేసిన సత్కారం, చూపిన మర్యాద మరువలేనివి.

### అమెరికన్ హాస్యం

నాటి రాత్రి హోటల్‌కు తిరిగివచ్చి, కాఫీ సేవించడానికై అందులోనేవున్న "డ్రగ్ స్టోర్సు"లోకి వెళ్ళాను. అప్పటికే అక్కడ కొందరు నా మిత్రులు కాఫీ త్రాగుతున్నారు.

అక్కడ వడ్డన చేసేది వదినేడు, వద్దె నిమిదేళ్ళ అమ్మాయి, ఆమె కవల సోదరుడు. ఇద్దరూ లావుగా, హాస్యనటులు హార్డీ లెందు వేషాలు దరించినట్టు వున్నారు.

మా జర్నలిస్టులలో ఒకరు ఆ అమ్మాయిని పిలిచి నారింజ రసం కావాలన్నారు. "బిగ్ ఆర్ స్మాల్?" (పెద్దదా, చిన్నదా?) అని ఆమె అడిగింది. చిన్నది తెమ్మంటే ఎంత తక్కువ తెస్తుందోనని పెద్దది తెమ్మని నా మిత్రుడు చెప్పాడు.

ఆమె తెచ్చిన గ్లాసు చూస్తే మాకు పొట్ట పగిలేలా నవ్వొచ్చింది. ముగ్గురు మనుషులు అతి కష్టం మీద తాగ కలిగినంత నారింజ రసం ఆమె తెచ్చింది. మా మిత్రుడు తెల్లబోయాడు. అతన్ని చూసి మేము, మమ్మల్ని చూసి కవలలు, వారిని చూసి మళ్ళీ మేము-అలా అరగంటసేపు ఎంత విపరీతంగా నవ్వామో చెప్పలేను. తెల్లబోయిన మా మిత్రుడు కూడా తేరుకుని, సహృదయుడు కావడం వల్ల మా నవ్వులో పాల్గొన్నాడు. మా నవ్వుకు అసలు కారణం నవ్వుతున్నప్పటి ఆ లావుపాటి కవలల తీరు కావచ్చు.

నవ్వు ఆగిపోయిన తరువాత మా మిత్రుడు ఆ యువతిని తాపీగా అడిగాడు: "నువ్వు ఇంత చేటు నవ్వి ఎంతకాలమైంది."

దానికి గ్రూచోమార్క్స్ (హాలీవుడ్ హాస్యనటుడు) మాత్రమే ఇవ్వగలిగినంత వేగంగా, గంభీరంగా ఆమె సోదరుడు సమాధానమిచ్చాడు: "అద్దంలో తన్నుతాను చూసుకున్నప్పుడల్లా ఆమెకు నవ్వొస్తూనే వుంటుంది."

మళ్ళీ పది నిమిషాలసేపు నవ్వులు చెలరేగాయని వేరే చెప్పనక్కర్లేదు.

(సశేషం)

## "ఈ జగత్తుకు ధనమే మూలం కాదు"

### శాస్త్ర, సాంకేతిక నిపుణులు దానికంటె ముఖ్యులని ప్రధాని నెహ్రూ అభిభాషణ

బొంబాయి, ఆగస్టు 20 — ధనం జీవితానికి ప్రధానమైనది కాదని, అది అంటే తనకు ఎక్కువ గౌరవంలేదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

డబ్బు చాలా హానికరమైనదని, మనకు దాని అవసరం వున్నప్పటికీ, దాని ఆరాధన చాలా చెడ్డదని, అది ఎంత తగ్గితే అంత మంచిదని ఆయన అన్నారు.

నిన్న ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజీకి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రధాని నెహ్రూ పైవిధంగా అనగానే సభలో నవ్వు వినవచ్చింది.

పారిశ్రామికీకరణలో డబ్బు అవసరమైనదై నప్పటికీ, దానికి ద్వితీయ ప్రాముఖ్యతే వున్నదని, ఆధునికశాస్త్ర, సాంకేతిక రంగాలలో శిక్షణపొందినవారు ధనంకంటె ముఖ్యులని ఆయన ఉద్ఘాటించారు. మన దేశానికి అనివార్యమైన శాస్త్ర, సాంకేతికాభివృద్ధి, పారిశ్రామికీకరణలు, ఆధ్యాత్మికపునాదులపై నిర్మింపబడగలవన్న ఆశాభావాన్ని ప్రధాన మంత్రి వ్యక్తపరిచారు.

## సరిహద్దు సమస్యలు

### కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ స్థాయీ సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 20— విదేశవ్యవహారాలపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యుల స్థాయీ సంఘం మొన్న గంటన్నర సేపు చైనా-ఇండియా, ఇండియా-పాకిస్తాన్ సరిహద్దుల సమస్యలపై చర్చించింది.

చైనావారు తమ భూభాగమని వాదిస్తున్న ప్రాంతాలను, వారు ఇప్పటికి ఆక్రమించుకొన్న ప్రాంతాలను గురించి విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ మ్యాప్ సహాయంతో సభ్యులకు వివరించారు.

పాకిస్తాన్ దురాక్రమణ క్రిందవున్న కాశ్మీరు ప్రాంతంలో 3,700 చదరపుమైళ్ళు భూభాగం తమకు చెందాలని చైనా కోరుతున్నట్టు కనిపిస్తున్నదని శ్రీమతి మీనన్ పేర్కొన్నారట.

ఇండియా-పాకిస్తాన్ సరిహద్దు గుర్తింపు విషయంపై ఆమె వివరిస్తూ, రాజస్థాన్-పశ్చిమ పాకిస్తాన్ వైపు కొద్దిపాటిప్రాంతంలో తప్ప మిగిలిన 1272 మైళ్ళ పొడగు సరిహద్దు గుర్తించడం జరిగిందని చెప్పినట్టు తెలుస్తున్నది.

తర్వాత బెంగాల్- తూర్పు పాకిస్తాన్ వైపు 1,349 మైళ్ళ సరిహద్దులోను 1064 మైళ్ళ పొడవునా కర్రలు పాతడం జరిగిందట.

97 మైళ్ళ సరిహద్దును నదీ ప్రాంతంగా పేర్కొనడం జరిగిందని, నెరూబారీ ప్రాంతంలో సరిహద్దు గుర్తింపు కార్యక్రమం వచ్చే ఏడు ప్రారంభమౌతుందని ఆమె వివరించినట్టు తెలుస్తున్నది.

## ఎగుమతులకు ప్రోత్సాహం

### ఆదాయం పన్ను మినహాయింపు ప్రతిపాదనకు శ్రీ మురార్జీ వైముఖ్యం

బొంబాయి, ఆగస్టు 20— ఎగుమతుల ప్రోత్సాహానికి ఆదాయం పన్ను మినహాయింపు ఒక మార్గంగా తాను ఆమోదించజాలనని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ప్రజలందరి పనిచేసే శక్తిని పెంచడమే నేడు దేశాన్ని ఎదుర్కొంటున్న అసలు సమస్యని, ఎగుమతులు ధనం రూపంలోనే ప్రోత్సాహాన్ని కోరే పద్ధతిలో, సమాజంలోని ఇతర వర్గాలకు ప్రోత్సాహాన్ని కలుగజేయడానికి ప్రభుత్వానికి వున్న శక్తి బాగా తగ్గిపోతుందని ఆయన అన్నారు.

ఇక్కడి భారతీయ వ్యాపారుల మండలి కార్యవర్గం సభ్యులతో చర్చలు జరిపిన తరువాత, ఎగుమతుల ప్రోత్సాహానికి ఆదాయం పన్ను మినహాయింపులను కలుగజేయాలని మొదలియార్ కమిటీ చేసిన సిఫార్సుపై శ్రీ దేశాయ్ తమ అభిప్రాయాలను ప్రకటించారు.

ప్రభుత్వం ఇతర ప్రోత్సాహాలను పరిశీలిస్తున్నదని ఆర్థికమంత్రి తెలియజేశారు కాని అవి ఏమిటో వెల్లడించలేదు.

## రాష్ట్రమంత్రుల పర్యటన

హైదరాబాద్ ఆగస్టు 20— రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి చిత్తూరు జిల్లాలో ఈ నెల 25 వ తేదీవరకు పర్యటించి, మద్రాసు నుంచి 26 వ తేదీన విమానంలో బయలుదేరి ఆరోజు సాయంత్రం 8 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

రాష్ట్రప్లానింగ్ మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి, ఈ నెల 22 వ తేదీన ఇక్కడ నుంచి మోమిన్‌పేట వెడతారు. ఆయన అక్కడనుంచి బయలుదేరి మేకవనంపల్లి, బుద్దేరు, కోమిసెట్‌పల్లి, వట్లూరు, మారపల్లి గ్రామాలలో పర్యటించి 25 వ తేదీకి హైదరాబాద్ తిరిగివస్తారు.

రాష్ట్ర ధర్మాదాయశాఖ మంత్రిణి శ్రీ మతి టి. ఎన్. సదాలక్ష్మి ఈ నెల 28 వ తేదీన విజయవాడ వెళ్ళి, అక్కడ నుంచి నూజివీడు, వినన్నపేటలను సందర్శించి 30 వ తేదీకి హైదరాబాద్ తిరిగి వస్తారు.

రానున్న పదేళ్ళలో డాక్టర్ల కొరతను తొలగించడానికి కేరళ రాష్ట్రంలో మరికొన్ని వైద్యకళాశాలలను ప్రారంభించడానికి ప్రభుత్వం నిశ్చయించినట్టు రెవిన్యూ మంత్రి శ్రీ చంద్రశేఖరన్ చెప్పారని పాలఘాట్ వార్త.

## జీవవాక్యం

### పార్టీరహిత ప్రజాస్వామ్యం

పార్టీ రహిత

ఆంధ్రజ్యోతి వనితలోకం

ప్రతి మంగళవారం ప్రచురణ

# చెప్పుడు మాటలు తెచ్చే చేటు

"విన్నిమాటలకంటె చెప్పుడు మాటలు చేటు". అవి కలిగించే హాని ఇంతంత కాదు. ఒక్క శబ్దం మారినా అర్థం మారిపోతుంది. ఆ నోటా ఆ నోటా పడి, మాట దళాపతారా లెత్తి అసలు వ్యక్తి చెవినిబడేసరికి విపరీతార్థం వెలిగ్రక్కుతుంది

నిత్య జీవితంలో మనకు విభిన్న దృక్పథాలు, వింత మనస్తత్వాలున్న మనుషులనేకమంది తటస్థపడుతుంటారు. "తమదారిని తాముపోయే" ప్రవృత్తిగల వ్యక్తులు ఉపకారం చేయకపోయినా అన్యుల కపకారం మాత్రం తలపెట్టరు. సరే, ఉత్తమోత్తములనబడేవా రెలాగో తమపనులను మానుకొని అయినా ఇతరులకు సహాయం చేస్తారు. ఎటు తిరిగి ఈ రెండు వర్గాలకూ చెందని వాళ్ళుంటారు చూడండి - వాళ్ళతోనే వస్తుంది పేచీ. అలాంటి సంకుచిత మనస్తత్వం కలవాళ్ళే ఎప్పుడూ అటు నాలుగూ, ఇటు నాలుగూ చేరవేసి తమ పబ్బాలు గడుపుకొనజూస్తారు. ఇది క్రూరమైన మనస్తత్వ మనుకోండి!

"ఆడవాళ్ళ నోట్లో నువ్వుగింజ నాన" జనిలోకోక్తి. స్త్రీలలో నిజానికి బలహీనత ఒకటి రెండు మోతాదు లెక్కువే ననిపిస్తుంది. ఏదైనా కొత్త సమాచారం చెవిని పడిందంటేచాలు- పనిగట్టుకు ప్రచారం చేస్తారు. "అయ్యో! విన్నే! ఈ విర్డూరం విన్నావా? ఇందాక మా వక్కింటామె కాబోలు అన్నది.." అంటూ ప్రారంభించి, విరిచి, చరిచి, అసలు విషయానికి నాలుగు అతిశయోక్తులు చేర్చి చెప్పేవ్యక్తులు. మనకు నిత్యజీవితంలో తారసపడుతూనే ఉంటారు. ఆలనాడు కైకేయి, మందరమాటలువినేరామాయణంలో శాశ్వతంగా దోషియై నిల్చిపోయింది. ముందుగా ఇలాంటి మాట చెప్పకూ చెప్పకని మంథరను మందలించిన కైకమ్మ. "ఆ! నేనేం రాణి నవుతానా? రాజమాత నవుతానా! ఎవరు పట్టాభిషిక్తులయితేనేం! నావాళ్ళే మేమైనా ఒరిగిపడుతుందా? ఏదో



కర్టెనులకు డిజైను

—జి. రామ సూర్యభాస్కరం. (ఇందుపల్లి)

శ్రీమతి జి. పద్మజాదేవి

నోరుండబట్టలేక అభిమానంకొద్దీ, అన్నాగాని," అంటూ మందర ప్లేటు మార్చేసరికి మారు మాట్లాడలేక పోయింది. వేయగా వేయగా ఒక గడ్డయినా తగిలినట్టు, "చెప్పుడు మాటలు" ఎప్పుడో ఒకప్పుడు తల కెక్కుతాయి, మనిషి కున్న వివక్షణా జ్ఞానం కాస్తా మటుమాయ మవుతుంది. వరాలు పొందినది కైకేయి, మెచ్చియిచ్చినది దశరథుడు; చివరికి అడవుల పాలయింది అభమూ శుభమూ ఎరుగని సీతా-రాములు.

బస్తీలలో ఇరుగు పొరుగునున్నా ఒకరి గొడవ ఒకరి కంతగా పట్టదు, పల్లెటూళ్ళలో అయితే ఒక్క యింట్లో తుమ్మినా, దగ్గినా కూడ పదిమందికి తెలియాల్సిందే, ఏమో, ఎవరి కష్టసుఖాలు వాళ్ళవి, మన కెందుకు అనుకొనేనివాళ్ళు కొందరయినా తప్పనిసరిగా ఉంటారు పల్లెలలో మేనూ పంచి, చెవులు రిక్కించి, ఆ తుమ్ముకు, ఆ దగ్గుకు కారణం తెలుసుకొంటా రలాంటి వ్యక్తులు: కారణం తెలిసిందా, ఓహో అదా సంగతి అని పెద్ద పరిశోధనచేసి బయం పొందినట్టుగా ఉంటుంది వాళ్ళ వ్యవహారం.

నాలిక ఋజువున వేసికొని తిరిగే వార్తా ప్రసారక యంత్రాలలాంటి వ్యక్తు లుంటారు చూడండి, (అసలు వారి జాబితాలో కెప్పుడూ తాజా వార్త కెక్కుతూనే ఉంటాయి లెండి) వాళ్ళకు ఏ యింటిలోనైనా రగడ కాస్త జరిగిందీ అంటే నిమిషాలమీద తెలియాల్సిందే; యింక ఆ విషయం చిలవల పలవలతో రచ్చబండమీద కెక్కుటాని కేంతోసేపు పట్టదు. రైలు ఇంజను పొగలాగా, నలు ప్రక్కలకూ తెలిసిపోతుంది. ఆ త్తాకోడళ్ళూ, భార్యా భర్తలూ, తోడు కోడళ్ళూ, ఇలాంటి వారికి స్థాయీ కేంద్రాలు. ఏ యిద్దరి మధ్యయినా కాస్త అభిప్రాయ భేదం పొడగట్టిందా అంటే చాలు, అటొక పుల్ల ఇటొక పుల్ల ఎగదోయడం వీరివంతు, చివరికి అది కాస్త కోతిపుండు బ్రహ్మరాక్షసిలా అయి, ఆ వ్యక్తు లిద్దరూ ఉత్తర, దక్షిణ ధృవాలులా తయారవుతారు.

మా పిన్నిగారి ఊరులో ఒకామె ఉంది. ఒకామె అనడంకంటె ఒక కుటుంబం అంటే బాగా వుంటుంది. దురదృష్టవశాత్తూ, మా పిన్నిగారింటికి దగ్గరలోనే వుంది వాళ్ళయిల్లు. ఆమెకు ఇంట్లోపని అయినదగ్గరనుంచి దారినపోయే దానయ్య మొదలు గొడ్లకాచే పిల్లవాడివరకూ, అందరిదగ్గరా తాజావార్తలు సేకరించడం, పదిమందికీ పంపిణీ చేయడం నిత్యకార్యక్రమం. అవి దేదో పెద్దది పోనీలే అనుకొంటేపల్లెలు కూడా తల్లికి వ్రతరూపాలే అయ్యాయి ఏ వాడ చిలుక ఆవాడ పలుకులే పలుకుతుందన్నట్టుగా. నే నొకసారి వేసవి సెలవులకు మా పిన్నిగారి ఊరు వెళ్ళాను. మా పిన్ని కోడలు అనబే లోకజ్ఞానంలేని మనిషి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళనేరకం, ఆమెను నెమ్మదిగా వారు చేరదీసి ఉపదేశించారు. "ఎన్నాళ్ళుటాపమ్మా యింక - వేరింటి కాపురం లేకుండా? మీ పుట్టింటివాళ్ళు కూడ కాస్తో కూస్తో ఇచ్చారాయే! ఆడబిడ్డ లుంటే మాత్రం? ముందు నీది నీవు చూసుకో!" అంటూ, ఇంచేం! అసలే కోతి, అందులో నిప్పులు తొక్కిందన్నట్టుగా ఆ మనిషి అప్పటి నుంచి చేసిన ఆగడం అంతాయింతా కాదు. మంచీ-మర్యాదా లేకుండా నానా అల్లకల్లోలం చేసివేసింది

కుడికన్ను తుదరేసి ఎడమకన్ను ఎగరవేస్తూ, మాటలు ముక్కులు విడుస్తూ, బారలు చాచి రకరకాల హావభావాలతో సేకరించిన వింతలను విన్పించి తాత్కాలికంగా శ్రోతల నాశ్చర్యచకితులనుచేస్తారు. ఇలాంటి ప్రవృత్తిగల వ్యక్తులు. ముఖ్యంగా స్త్రీలు మాటలలో నెటజాణలయే ఉంటారు కనుక అలాంటి మనస్తత్వం కలవాళ్ళను చూసి కలభాషిణులని కిలలోకూడ మోసపోవద్దు సుమా! వాళ్ళ కలహాభాషిణులు!

చెప్పుడు మాటలలో కొంపలు కూలిపోతాయి. భార్యాభర్తల జీవితాలలోనైతే పెనుతుఫాను రేగుతుంది. అత్తాకోడళ్ళమధ్య చిచ్చు రగిలించంటే జీవితాంతం అరదు. ఇంక తోడు కోడళ్ళమధ్య అంటారా చెప్పగుడిచేస్తే భగ్గుమంటుంది. చెప్పుడు మాటలను గురించి వ్రాస్తుంటే నా చిన్నతనంలో జరిగిన సంఘటన గుర్తుకు వస్తున్నది. అక్కపెళ్ళి పెద్దమ్మ మాత్రం మనకు దేనికి? ఎవరి భారం వాళ్ళనె తిన పెట్టేయండి. అనేదికా! ఆయన చెవి కెక్కించుకొనలేదు. వచ్చిన ఇద్దరు కోడళ్లు అక్షరజ్ఞానమున్నా పూర్తిగా సంస్కారం లేనివాళ్ళనే చెప్పాలి. ఒకరోజు పెద్దమ్మ ఊరి కెళ్ళేసరికి, నీవంటే నీవనవంతులుపోయి మట్టిగ చిలక్కొండా కూచున్నారట. ఇదంతా గ్రహిస్తున్న పెద్దనాన్నకు కోపంవచ్చి ఇలాఉంటే లాభంలేదని మరునటిరోజే వేర్లు పెట్టేశారట...

ఒక యింటిలో ఉన్నప్పుడు కష్టసుఖాలు లేకుండా ఉండవు. అది గమనించకుండా ఎల్లీ - పుల్లీ అంటూ బయటవాళ్ళకు చెప్పినంతలో ఏమీ జరగదు. మన గట్టు పోవడం తప్ప. కష్టమైనా సుఖమైనా ఎవరిది వారు భరించాలి కాని బెంబేలుపడితే కన్నూ మనదే వ్రేలూ మనదే అన్నట్టవుతుంది. తమ గౌరవం కాపాడుకొనడం చేతగాని వాళ్ళు, ఎదుటి వ్యక్తుల గౌరవాన్నేమి కాపాడగలరు? అలాంటివాళ్ళ చెవిన ఈ చెప్పుడు మాటలు పడ్డాయి అంటే నిమిషాలమీద అమలులోకి వచ్చేస్తాయి. వాళ్ళు సలహా ఇచ్చిందే చాలని "పెచ్చుకోలుకు" ఆ సమయంలో ఇల్లింతా రోచి పెడేస్తేస్తారు తెలిసీ తెలియని వ్యక్తులు

"ఎద్దుపుండు కాకికి నెప్పా" అని చెప్పే వాళ్ళకేం - నాలుగు పుల్ల లెక్కించి ఎవరైనా బాధపడుతూంటే చూసి ఆనందిస్తారు. మనసులు విరిగాయంటే అతకడం అసంభవం. ఎవరి కష్టసుఖాలు, వరువు మర్యాదలూ వాళ్ళే ఆలోచించుకోవాలి. జీవితమంటే ఒకనాటిది కాదు. ఒడుదుడుకు లనేవి సర్వసహజం:

అయినప్పటికీ కానీ ఏర్చీ కూర్చీచెప్పడం కొందరు వ్యక్తులకు వినోదమని సరిపెట్టుకొనాలికాని వినేవాళ్ళు వివేకాన్ని కోల్పోకూడదు. "వినదగు నెవ్వరు చెప్పిన, వినినంతనె వేగపడక వివరింప దగున్" అన్న సూక్తి ననుసరించే సాకల్యంగా ఆలోచించాలి. అలా చెప్పవచ్చినవాళ్ళను, అలాగే లెండి! పాపం! పాపం? మీరు మాచేలు కోరి చెబుతున్నారనైనా సరిపెట్టాలి. లేదా పోనీలెండి! ఎవడి బాగోగులు వాడికి తెలియవా? మధ్య మన కెందుకు రంపశోష అని యుక్తి యుక్తంగా నైనా నోరు కట్టించాలి!

ఇలాంటి తత్వం గలవాళ్ళు మానసికంగా బలహీనులని చెప్పాలి! ఈర్ష్య, ద్వేషం అహంభావం - ఈ సంకుచితత్వానికి మూల కారణాలు. సంఘానికి చీడపురుగులైన ఇట్టి వ్యక్తులవల్ల కుటుంబ వ్యవస్థ దెబ్బతింటున్నది. అమాయకులైన స్త్రీ లెందరో చెప్పుడు మాటలు విని గృహాలను అశాంతికి నిలయాలు చేస్తున్నారు. పండంటి కాపురాలలో నిప్పు పోసుకొంటున్నారు.

పురుషుల్లోకూడా యిలాంటి నైజం కలవాళ్ళుంటారు, అయినా ఈ విషయంలో స్త్రీలదే పైచేయంటే అతిశయోక్తి కాదేమో! విద్యావంతులలో కూడ ఈ దురభ్యాసం ఉన్నవాళ్ళున్నారంటే అది కేవలం సంస్కార లోపమే ననిపించుకొంటుంది.

ఆత్మ విమర్శ చేసికొంటూ విశ్వాసంతో పురోగమించాలి కాని చెప్పుడు మాటలు వింటే సజీవంగా ఆరోతోకానికి క్రుంగిపోవడం తప్పదు.

# ఎవరు ఆదర్శనారి?

## రచయిత్రులకు మనవి

మీ దృష్టిలో ఆదర్శ నారి ఎవరు? పురాణాలకు గాని, దేశ చరిత్రకుగాని, జాతీయోద్యమ చరిత్రకు, సంఘ సంస్కరణ రంగానికి గాని చెందిన ఏ ప్రసిద్ధ మహిళనైనా తీసుకుని, ఆమెను మీరు ఆదర్శ నారిగా ఎందుకు పరిగణిస్తున్నారో వర్ణిస్తూ 150, లేక, 200 మాటలను మించకుండా వ్యాసాలు వ్రాసి పంపండి. వచ్చిన వాటిలో యోగ్యమైన వాటిని "ఆంధ్రజ్యోతి - వనితావని" శీర్షికలో ప్రచురిస్తాము. రచయిత్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మా నమ్మిక.

—ఎడిటర్, "ఆంధ్రజ్యోతి"

# ఆరోగ్య రక్షణ

## ఉబ్బసం వ్యాధి-2

ఇక్కడి కొన్ని ఉదాహరణలను పేర్కొంటున్నాను:

సత్యవతి పంచి పుష్పారైన యువతి. ఎప్పుడూ సినీమాలు, పిక్నిక్కులు, పార్టీలు కావాలి. ఎప్పుడు సరదాగా అందరితో తిరిగి కబుర్లు చెప్పుకుంటుండే స్వభావం. ఆమెకు వివాహమైంది. తను మోహించి చేసుకున్న భర్త ఎప్పుడూ మూలకూచుని తన పనేదో తను చూసుకుంటూ అందులో లగ్నమై ఇతరులతో సరదాగా తిరగలేని స్వభావం కలవాడుగా మారాడు. భార్యతోనైనా సరదాగా వుండడం మానేశాడు, ఆమె డాక్టరుతో ఇలా చెప్పింది: "ఏ సినీమాకో పోదాము పదమంటే ఆయనకు నోట మాటైనారాదు. పైగా, ఒక మూల

డాక్టర్ ఎం. కామరాజు

సినీమా పైపైపోతుంటే కుర్చీలో కూర్చున్నవారు అట్టే గుర్రుపెట్టి నిద్రపోయేవాడు నాకు పట్టరాని కోపం వచ్చేది. అంతలో హఠాత్తుగా నా ఛాతీ బిగుసుకుపోయి దగ్గు, ఆయాసం, పిల్లికూతలు వచ్చేవి. ఒకసారి ఇలా జరగగానే ఇల్లుమీదనున్ను అలారం గడియారాన్ని తీసి నేలకు వేసి కొట్టేశాను అయన్ని లేపడానికి! తరువాత నా భర్తమీద కోపం వచ్చినప్పుడల్లా నాకు ఉబ్బసం వచ్చేది. ఇటీవల నా పిల్లల మీద కోపం వచ్చినా, వాళ్ళకు జబ్బు చేసినా, నాకు ఉబ్బసం వస్తున్నది!"

ఇంకొకటి: ఒక యువకుడు పెద్దవాడైన తరువాత తన తండ్రివరో, తన తల్లి చెప్పలేక పోవడం తెలుసుకుని తను చిన్నతోయినప్పుడల్లా ఉబ్బసం వచ్చేదని చెప్పేవాడు.

వేరొకటి: ఒకరికి ప్రయాణంలో ఓడలో వుండగా తుఫాను వచ్చి ఆ ఓడ మునిగిపోతుందేమో అన్న భయం వచ్చినవెంటనే ఉబ్బసం ప్రారంభించినదట! మరొకటి: ఒకపిల్లవాడతిచురుకైనవాడు. ఎప్పుడూ కాళ్ళు చేతులూ ఆడుతూ వుండాలి. ఇంట్లో ఏ వస్తువు దొరికినా సరే ఆ వస్తువును విరగగొట్టడమో, బయటికి విసరివెయ్యడమో చేస్తూండేవాడట. వాడిని రకరకాల శిక్షణలతో పెట్టి వస్తువులు పాడైయ్యకుండా ప్రతినిమిషం అందరూ చూసుకోడం ప్రారంభింతగా ఆ పిల్లవానికి ఉబ్బసం రావడం ప్రారంభించింది.

డాక్టర్ అది కనిపెట్టి వానిని ఏ అదుపులోను పెట్టరాదు, కావలసిన వస్తువులనన్ని దాచుకోండిగాని వానిని చిర్చుచింతవద్దని సలహా ఇచ్చాడు, ఆ సలహా అనుసరించగానే ఆ ఉబ్బసం తగ్గిపోయింది.

ఇంకొక ఉదాహరణ: కొందరు పిల్లలు గారాబంగా పెరుగుతారు. ఇంకో పిల్ల పుట్టగానే తల్లి తన్ను విడిచి క్రొత్తపిల్లలనే చూసుకోవడం ప్రారంభించిందన్న కారణంవల్ల పెద్దవానికి ఉబ్బసం రావడం కద్దు!

పై ఉదాహరణల వల్ల మనసుకు, ఉబ్బసం వ్యాధికి గల సన్నిహితత్వం తెలుస్తుంది. కాని అన్ని కేసులలో ఇది వర్తించదు. ఇది ఉబ్బసానికి అరుదైన కారణాలలో ఒకటి. కాని ఇతర కారణాల వల్ల ఉబ్బసం వున్న వారికి ఏ విధమైన మనోవ్యధలు పెంచుకోకూడదని నిరూపిస్తుంది. అసూయ, ఆదుర్దా, భయం, నిస్పృహ, తప్పు చేశామే అన్న తాపం, గృహ కలహాలు, ద్వేషాలు, కసి తీర్చుకుందా మన్న రోషం, ఆవేశాలు, నిరంతర ఆలోచనలు - ఇల్లాంటివన్నీ ఉబ్బసం ఉన్నవారికి పడవు. అధికమైన దేహశ్రమ, మనోశ్రమ, లాయర్లు, డాక్టర్లు వ్యాపారస్తులు మొదలయినవారికి తమ వ్యాపారాన్ని గురించి నిరంతర ఆలోచనలు, దేహకు భోజనం చెయ్యకపోవడం, వ్యాయామం లేకపోవడం - ఇవన్నీ ఉబ్బస ముస్నవారికి తగవు.

ఉబ్బసం వ్యాధికి నాల్గవ కారణ మింకొకటున్నది. మన రక్తంలో తెల్లకణాలని ఎర్రకణాలని రెండు రకములుంటాయి. రక్తం పరీక్షిస్తే ఏవి ఎన్నివున్నాయో తెలుస్తుంది. ఇందులో తెల్లకణాలలో అనేక రకాలున్నవి. వాటిని వేరు వేరుగా లెక్కపెడతారు. వీటిలో ఒక రకము వాటిపేరు Eosinophils "ఇయొసినోఫిల్స్" అంటాము. వీటిసంఖ్య నూరు తెల్లకణాలలో రెండు మొదలు ఐదు వరకు వుంటవి. ఇవి ఏ కారణం వల్లనో తెలియదు గాని, కొందరికి నూటికి 20, 30, 50, 60 పైగా పెరుగుతాయి. అలాటివాళ్ళలో కొందరికి ఏ జబ్బూ చెయకపోవచ్చు; కొందరి వంశాలలో అందరికి ఇవి ఎక్కువగా వుండవచ్చు. అందులో కొందరికి మాత్రం ఇవి ఎక్కువగా వుండడం వల్ల ఉబ్బసం జబ్బు వస్తుంది. కొందరికి క్షయ రోగంలో లాగే దీర్ఘమైనదగ్గు, Low Fever జ్వరం వస్తుంది. ఈ పరిస్థితుల లో ఎక్సరేలో పరీక్షిస్తే క్షయ లో లాగే బగ్గిబగ్గిలుగామచ్చలుకనబడతవి. ఈజబ్బును ఇయొసినోఫిలియా అని, ఈపిరి తిత్తులను ఇయొసినోఫిలిక్‌లంగ్ అనీ అంటాము. దీన్ని బట్టి క్షయ కాదని నిరూపింతవచ్చు.

ఇది ఉబ్బసానికి సాధారణమైన కారణం కాదు. అరుదైన కారణం. బాగా ప్రతి ఉబ్బసం కేసులో మొదట రక్త పరీక్షచేసి, ఇది లేదని తెలుసుకుంటేతప్ప సరియైన వైద్యం చెయ్యలేదు.

రక్తదోషముంటే దానికి కొన్ని మందులు, ఇంజక్షన్లున్నాయి. ఇవి వాడితే కొన్ని సంవత్సరాలవరకు ఉబ్బసం రాకుండా



మూలలకు డిజైను

—బట్టు హరిబాబు, రేపల్లె.

కాపాడగలం. తిరిగి వస్తే తిరిగి అ మందునే వాడాలి.

### చికిత్సా విధానాలు

(1) ఎంత ఆయాసమున్నా మంత్రంలా తగ్గించే ఇంజక్షనొకటుంది. అది అందరు ఇంగ్లీషు వైద్యులకు తెలిసినదే!

వెంటనే ఇంజక్షన్ చేయించుకొని తిరిగి ఆయాసం రాగానే నాలుగు గంటల కొకసారి రోజుకు రెండు, మూడు ఇంజక్షన్‌లు చేయించుకోవచ్చు. తగ్గేవరకూ రోజు కొకటి ఇంజక్షనిస్తే చాలదు. ఆయాసం తగ్గేవరకు తరుచు ఇవ్వవలసినదే!

(2) కొన్నిసంవత్సరాలకి ఈ ఇంజక్షను



డిజైను: ఎమ్. జ్యోతి.

వని చెయ్యడం మానెయ్యవచ్చు. అప్పుడు తగు వైద్యునిచే ఇతర ఇంజక్షన్లు చేయించుకోవాలి!

కొందరు స్వంత వైద్యాలు, స్వంత ఇంజక్షన్లు చేసుకోడం ప్రారంభించారు. కాని ఇది ప్రమాదకరమైన పని. ఎవ్వరినీ చేసుకోనివ్వరాదు, చేసుకో కూడదు; డాక్టర్లే చెయ్యాలి. కొందరిజబ్బుకోసం నల్లమందు అలవాటుచేసుకుంటారు. నల్లమందును ఈజబ్బులో ఏ రూపలోను వాడకూడదు. ప్రమాదకరమని ఇటీవల నిర్ధారణైనది. స్వంత వైద్యం పనికిరాని జబ్బు కనుక ఇక మందుల సంగతి వ్రాయను.

కొన్ని మానసిక జాగ్రత్తలను గురించి ఇదివరలో చెప్పాను. ఇక ఈ క్రింది జాగ్రత్తలు వారికి ఉపయోగింతవచ్చు:

స్థలం మార్పు: సముద్రతీర ప్రాంతాలలో నీటి ఆవిరెక్కువగా వుంటుంది గనుక సముద్రం దూరంగా వున్న స్థలానికి వీలైతే మారాలి. హైదరాబాదు మొదలైన వూళ్ళు సముద్రం దగ్గర లేనందువల్ల ఉబ్బసం వారికి మంచిది. సాధ్యమైతే ఊరు మార్చడమే మంచిది. బందరులో నిరంతరం ఉబ్బసంతో బాధపడుతుండే మనిషి హైదరాబాదుకు వచ్చి ఇక్కడనే జీవనోపాధి ఏర్పాటు చేసుకోగానే ఉబ్బసం పూర్తిగా తగ్గిపోయిన కేసొకటినే నెరుగుదును. ఈ స్థలం మార్పు ఎంత తమాషాగా పని చేస్తుందంటే ఊరు మార్పుటకు వీలులేని వారు తామున్న ఇల్లయినా మార్చి వూరుకు కొంచెం దూరంగా వున్న ఇంటికి వెడితే ఉబ్బసం రాకపోవచ్చు.

సాధ్యమైనంత వరకు తగు వైద్యునిచే పరీక్ష చేయించుకుని ఈ ఉబ్బసానికి కారణం కనిపెట్టడం ముఖ్యం! తాత్కాలికంగా ఆయాసం, దగ్గు తగ్గే మందులు ఉపయోగించవలసి వచ్చినా, కారణం తెలుసుకో గలిగితే ఇక రాకుండా జాగ్రత్తలు తీసుకోడానికి వీలవుతుంది. ఇది రక్తం మార్పువల్ల వచ్చినదా, లేక ఎలర్జి వల్ల వచ్చినదా? ఎలర్జి వల్ల వచ్చినదైతే ఇది తినే వస్తువులలో వున్నదా? పీల్చేగాలి కారణంగా వచ్చేదా? లేక ఏ అవయవంలోనో క్రిములుంటే వాటివల్ల వచ్చినదా? లేక ఎలర్జి, క్రిములు రెండూ కలిసి వస్తున్నదా? ఎన్ని మందులు, ఇంజక్షను లిచ్చినా కొన్ని రోజులపాటు తగ్గకుండా, రాత్రింబవళ్ళు వచ్చే ఉబ్బసంతోబాధపడుతుంటే తగుఆసుపత్రిలో చేరడం మంచిది. ఇట్లాంటి పరిస్థితి కొన్ని సంవత్సరాలు ముదిరిన కేసులో రావచ్చు. వారికి జాగ్రత్తగా ప్రత్యేక వైద్యం చేయాలి. క్రిములవల్ల వచ్చిన ఉబ్బసంకు మొదట ఆక్రోమైసినో, పెనిసిల్లిన్లో వారితే తప్పున తగ్గుతుంది. తగు వైద్యు నిచే వైద్యం చేయించుకోవాలిగాని ఈ జబ్బులో స్వంత వైద్యం పనికిరాదు.

ముఖ్యంగా ఉబ్బసంలేని రోజులలో శరీరం బలపడేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలి. వేళకు నిద్ర, వ్యాయామం, తగు విశ్రాంతి, వేళకు భోజనం, మంచి ఆహారం - పైటమినులతో కూడినది - ఇవన్నీ చాలా ముఖ్యం, ఆజీర్ణం చెయ్యకుండా చూసుకోవాలి. పొగలు, వాసనలు, చెమ్మ, దుమ్ము, వీటికి దూరంగా వుండాలి. చుట్టలు, సిగరెట్లు మానెయ్యడం మంచిది. జలుబు చెయ్యకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పనికిట్టుకుని వ్యాయామం చేసే కండలు పెంచుకోవడం మంచిది. పురుషులు స్త్రీలు కూడా కొన్ని ఉచ్ఛ్వాసనిశ్వాసాల సంబంధమైన వ్యాయామ ప్రక్రియలు నేర్చుకొని చెయ్యడం మంచిది. యోగాసనాలు తెలిసినవారి దగ్గిర నేర్చుకుని చేస్తే చాలా మంచిదని కొందరంటున్నారు. నాకు ఈ విషయంలో అనుభవంలేదు కాని ప్రతి రోజు ప్రొద్దుట, సాయంత్రం ఉబ్బసం లేని రోజులలో ఈ క్రింది వ్యాయామ ప్రక్రియ మంచిది. 10, 20 సార్లు ఊపిరితిత్తులలోని గాలంతా బయటికి పూర్తిగా పోయేటట్టు మెల్లగా, ఊపిరి వీలైనంత విడిచి పెట్టడం, తరువాత కావలిసినంత గాలి లోనికి పీల్చుకోడం. గాలి పీల్చుకోడానికి అంత శ్రమపడ నవసరం లేదు. వీలైతే పొట్టలోనికి పోయేటట్టు కూడా ప్రయత్నించవచ్చు. తరువాత గాలి లోనికి తనంతటతానే పోతుంది. దీనివల్ల ఊపిరితిత్తులలోలోనికి గాలి పోయి ఆరోగ్యం వృద్ధి అవుతుంది. ప్రత్యేక వ్యాయామం చెయ్యలేనివాడు ప్రతిదినం-స్త్రీలు, పురుషులు-రెండు మైళ్లునడిచి వెనక్కి రావడం అలవాటు చేసుకోవాలి. శరీర బలంవల్ల ఈ జబ్బును అణగగొట్టవచ్చు.

# వంటవార్పు

## మైదా పిండితో చేగోడీలు

కావలసిన సరకులు:- పావు వీశె డాల్డా లేకనూనె, అరపౌను మైదా పిండి, నిమ్మకాయంత వెన్న, చిటికెడు సోడా, తగినంత ఉప్పు, కారం, కొంచెం జీలకర్ర, మిఠాయి రంగు.

మైదాను శుభ్రంగా జల్లించాలి. ఈపిండిలో వెన్నముద్ద వేసి ఉండలు కట్టకుండా బాగాకలపాలి. తగినంత ఉప్పు, చిటికెడు సోడా వేసి కొట్టాలి, చెమ్మ పాలల్లో చిటికెడు మిఠాయి రంగు వేసి కలిపి, ఈ పాలను మైదా పిండిలో వెయ్యాలి, తగినంత నీరు పోస్తూ, ఈ మైదా పిండిని పూరీలకు కలిపినట్టుగా కలిపి ఓగిన్నెలో వుంచి మూత పెట్టాలి. చెగోడీలలో కారం కావాలనుకున్న వారు కారంలో పాటు జీలకర్ర కూడా చేర్చాలి. జీలకర్ర కొంచెం సూరిన కారం, ఈ సూరిన పొడిని కూడా మైదాలో వెయ్యాలి. ఉప్పుకొంచెం చాలు. ఇలా తడిపిన పిండిని సుమారు ఓగంటసేపు మూత పెట్టి నానినివ్వాలి. నీటితో తడిపినప్పుడే పిండి కాస్త గట్టిగా ఉండేటట్టు చూసుకోవాలి. నీరు ఎక్కువయితే పిండి నానినవెనుక మరీ సాగిపోతుంది.

ఓగంట నానేసరికి మైదా బాగా మెత్తపడి వల్లగా అవుతుంది. ఈ పిండిని కాస్త మర్దించి చిన్న చిన్న చేగోడీలు చేసుకోవాలి నానిన మైదా అవసరంవల్ల మైదాపిండి విరగకుండా సాగి అతి చిన్న చేగోడీలు వస్తాయి. ముందే బాణలి పొయ్యిమీద ఎక్కించుకుని చేగోడీలు చేసి పెట్టుకుని ఆపైన పొయ్యి అంటించాలి.

కాగితాలను పరచి చేగోడీలను సన్నగా చేసి ఆ కాగితాలు విడిగా ఉంచాలి. ఇలా పిండి అంతా చేగోడీలు చేసి ఆపైన బాణలి పొయ్యిమీద ఎక్కించాలి దోరగా వేగిన తరవాత తీసెయ్యాలి. నూనె పీల్చువు. మెత్తబడవు. పడిరోజులయినా కరకరలాడుతూ, నోట్లో వేసుకుంటే కరిగిపోయేటంత మెత్తగా వుంటాయి.

—లలిత.

## వెన్నప్పాలు

కావలసిన వస్తువులు: బియ్యము ఒకశేరు, ½ శేరు పంచదార, గసగసాలు, ఏలక్కాయలు నాలుగు.

చేసేవిధానం: మొదట బియ్యము నానబొయ్యాలి. సాయంత్రము వరకు నానిన బియ్యము శుభ్రముగా కడిగి బుట్టలో వాడబెట్టాలి. 10 నిమిషాలు నానిన తర్వాత ఆవిమెత్తగా పిండికొట్టి జల్లించుకోవాలి. అలా జల్లెడపట్టిన పిండి ఒకశేరు కొలుచుకొని తడిపిండిమీదే, ½ శేరు పంచదార. వెన్న కొద్దిగాచేసి బాగా రంపాలి. ఆ ముద్ద ఒక స్టీలు గిన్నెలో పెట్టి మూతపెట్టాలి అలా రాత్రంతా నానిన పిండి, ఉదయమే అప్పాలు చేసుకోవాలి. ఆ పిండిలో గసగసాలు పచ్చకర్పూరమువేసి, బాగా మర్దించి కలిసి ఏలకులపొడికూడవేసి, అప్పడాల పిండిమాదిరి కాచేవు మర్దించాలి, నెయ్యిగాని డాల్డాగాని దగ్గ మరగనిచ్చి చిన్న చిన్న అప్పాలుగా ఆపిపైపెట్టి, ఎర్రగాపోయేంవరకు, తీసికి మూత పడుండకుండ, ఎర్రగాపేవు వస్తే బాగుంటాయి.

—ఎం. ఎస్. లక్ష్మి

## వెన్నప్పాలు

కావలసిన వస్తువులు: బియ్యము ఒకశేరు, ½ శేరు పంచదార, గసగసాలు, ఏలక్కాయలు నాలుగు.

చేసేవిధానం: మొదట బియ్యము నానబొయ్యాలి. సాయంత్రము వరకు నానిన బియ్యము శుభ్రముగా కడిగి బుట్టలో వాడబెట్టాలి. 10 నిమిషాలు నానిన తర్వాత ఆవిమెత్తగా పిండికొట్టి జల్లించుకోవాలి. అలా జల్లెడపట్టిన పిండి ఒకశేరు కొలుచుకొని తడిపిండిమీదే, ½ శేరు పంచదార. వెన్న కొద్దిగాచేసి బాగా రంపాలి. ఆ ముద్ద ఒక స్టీలు గిన్నెలో పెట్టి మూతపెట్టాలి అలా రాత్రంతా నానిన పిండి, ఉదయమే అప్పాలు చేసుకోవాలి. ఆ పిండిలో గసగసాలు పచ్చకర్పూరమువేసి, బాగా మర్దించి కలిసి ఏలకులపొడికూడవేసి, అప్పడాల పిండిమాదిరి కాచేవు మర్దించాలి, నెయ్యిగాని డాల్డాగాని దగ్గ మరగనిచ్చి చిన్న చిన్న అప్పాలుగా ఆపిపైపెట్టి, ఎర్రగాపోయేంవరకు, తీసికి మూత పడుండకుండ, ఎర్రగాపేవు వస్తే బాగుంటాయి.

—ఎం. ఎస్. లక్ష్మి

విజయవాడ రేడియో కేంద్రంలో "వివిధభారతి" రిలే ప్రారంభోత్సవ సందర్భంలో నిన్న నాట్య ప్రదర్శన చేసిన మాంటిస్సోరి స్కూలు విద్యార్థినులు

# 'వివిధ భాషల మధ్య సమ్మేళనత్వం ఏర్పడాలి'

## అప్పుడే అవిత్వరగా అభివృద్ధి చెందగలదని బొంబాయి సభలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

బొంబాయి ఆగస్టు 19—

భారతీయ భాషలు ఒకదానితో మరొకటి సమ్మేళనత్వాన్ని పెంపొందించుకొనడం ద్వారాను, విదేశ భాషలతో ముఖ్యంగా ఇంగ్లీషుతో సంబంధం కలిగివుండడంద్వారాను మరింత త్వరితంగా అభివృద్ధిని సాధించగలవని ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు

ఇక్కడ భారతీయ విద్యా భవనం వారు నెలకొల్పిన సర్దార్ పటేల్ ఇంజనీరింగ్ కాలేజీకి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తూ, విజ్ఞానశాస్త్ర, సాంకేతిక విషయాలతో అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచానికి ఇంగ్లీషుభాష కవాటం వంటిదన్నారు

ఏ భాష అయినా ఇతర భాషలతో సంబంధాన్ని పెంపొందించుకొనడంద్వారా వృద్ధి చెందగలదన్నది తన విశ్వాసమని ఆయన చెబుతూ ఇండియాలో సహజంగా అన్ని భాషలు నిత్యం అభివృద్ధివథంలో పురోగమిస్తూనే వుండగలవని తాను నమ్ముతున్నానన్నారు.

భారతీయ విద్యాభవన్, సాహిత్య అకాడమీ తదితర ప్రచురణకర్తలు తక్కువ ధరలకు పుస్తకాలను ప్రచురించి విక్రయించడాన్ని గురించి ప్రధాని నెహ్రూ ప్రస్తావిస్తూ సరళమైన భాషలో వ్రాయబడి, తక్కువ ధరకు లభించే పక్షంలో మన దేశంలో గ్రంథాలకు, పత్రికలకు కూడా ఉజ్వల భవిష్యత్తు వుండగలదన్నారు.

మనదేశంలో మంచిమార్కెట్ వున్నదని ఆయన అన్నారు. మన ప్రజలు పబ్లిక్ లైబ్రరీలవల్ల పూర్తి ప్రయోజనాన్ని పొందడంతోపాటు ఎవరికి వారు తమ స్వంత లైబ్రరీలనుకూడా ఏర్పాటు చేసుకొనగలరన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు

సాహిత్య అకాడమి కృషిని శ్రీ నెహ్రూ ప్రశంసిస్తూ దేశంలోని అన్నిభాషల అవసరాలను తీర్చడానికి అదియత్నిస్తున్నదన్నారు

ఇతరదేశాల విజ్ఞానాన్ని ఇక్కడ ప్రజలకు అందించడానికై సాహిత్య అకాడమీ ఇంగ్లీషు గ్రంథాల అనువాదాలను కూడా ప్రచురిస్తున్నదని, అలాగే దేశంలో ఒక ప్రాంతపు విజ్ఞానాన్ని మరొక ప్రాంతానికి అందించడానికి కృషిచేస్తున్నదని అన్నారు.

ఇండియాలోని ప్రజలు తమ భాషతప్ప మరొకభాషను నేర్చుకొనడానికి ఆసక్తి చూపకపోవడం ఆశ్చర్యకరమని శ్రీనెహ్రూ చెప్పారు.

ప్రపంచంలో విజ్ఞానశాస్త్ర, సాంకేతిక రంగాలలో కలుగుతున్న అభివృద్ధికి అనుగుణంగా మనం వ్యవహరించ గలిగే నిమిత్తం విదేశభాషలను ముఖ్యంగా ఇంగ్లీషును నేర్చుకొనడం అవసరమని ప్రధాని స్పష్టంచేశారు.

ఈ విజ్ఞానశాస్త్ర, సాంకేతిక గ్రంథాలను తమ భాషలలోకి అనువదించ వచ్చుగదా అని కొందరు అంటారని, అయితే అది సాధ్యమయ్యే పనికాదని తెలిపారు

చౌకధరలకు గ్రంథాలను ప్రచురించి విక్రయించాలని ఇండియాలోని ప్రచురణకర్తలకు ప్రధాని నెహ్రూ సూచించారు.

### పారిశ్రామిక అభివృద్ధి

ఇండియా పారిశ్రామికంగా అభివృద్ధిని సాధించడం తప్పనిసరి అని ప్రధాని నెహ్రూ చెబుతూ ఇందుకు యంత్రాలు, శిక్షణ పొందిన సిబ్బంది, విద్యుచ్ఛక్తి అవసరమన్నారు.

ఈ ఇంజనీరింగ్ కాలేజీలో భావిభారత నిర్మాతలకు శిక్షణ ఇవ్వబడుతుంది కనుక దీని ఏర్పాటుకు తాను హర్షిస్తున్నట్లు ఆయన చెప్పారు.

సర్దార్ పటేల్‌తన జీవితకాలంలో నవభారతనిర్మాణానికి అవిరళకృషి సాగించారని ఇది ఆయనకు సముచిత చిహ్నమని ప్రధాని వివరించారు.

పారిశ్రామికీకరణను సాధించడానికి శిక్షణపొందినసిబ్బంది అవసరమని శ్రీనెహ్రూ చెబుతూ ఇందుకు ధనం అవసరమన్న అంశానికి తాను ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబోనన్నారు.

పరిశ్రమలను నడిపేవారు శిక్షణపొందిన సిబ్బందిగాని, డబ్బువున్న వ్యక్తులుకారని ఆయన అన్నారు.

మనదేశంలో పెక్కు సహజ సంపదలు వున్నవని, తగినంత మందికి మనం శిక్షణ ఇవ్వగలిగితే వారే మనకు అవసరమైన విద్యుచ్ఛక్తిని, యంత్రాలు మొదలైనవాటిని తయారుచేస్తారని అన్నారు.

ధనంపట్ల తనకు చాలా తక్కువ గౌరవభావ మున్నదని ఆయన వివరిస్తూ జీవితంలో డబ్బు ప్రధానమైనది కాదని. మనకు డబ్బు అవసరమే గాని దానిని మనం ఆరాధించరాదని అన్నారు.

మనదేశంలో అనాదినుంచి విజ్ఞానసంపన్నులే అగ్రస్థానం లభిస్తున్నదని ప్రధాని చెబుతూ గాంధీజీ, వినోబాజీ వంటి వ్యక్తులకు ఇండియాలో లభించిన నంతటి స్థానం మరే దేశంలో ఎవరికి లభించినదని ప్రశ్నించారు.

పశ్చిమ జర్మనీ, జపాన్, రష్యావంటి దేశాలు శిక్షణపొందిన సిబ్బంది వున్న కారణంగానే వాటి పరిశ్రమలను స్వల్పకాలంలో తిరిగి నిర్మించుకొన గలిగినవని ఆయన పేర్కొన్నారు.

మనం అభివృద్ధిని సాధించితీరగలమన్న విషయం నిర్వివాదమని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఇండియాలో పారిశ్రామికాభివృద్ధి ఇక్కడి వ్యవసాయాభివృద్ధిపై ఆధారపడి వుంటుందని కూడా శ్రీ నెహ్రూ వివరించారు.

శ్రీ నెహ్రూ ఈ ఇంజనీరింగ్ కాలేజీతోపాటు హంసరాజ్ మురార్జీ పబ్లిక్ స్కూలుకుకూడా ప్రారంభోత్సవం చేశారు.

విద్యాభవన్ పుస్తక ప్రచురణ విభాగం ప్రచురించిన కొన్ని గ్రంథాలనుకూడా ఆయన ఆవిష్కరించారు.

### రాష్ట్రపతి సందేశం

సర్దార్ పటేల్ ఇంజనీరింగు కాలేజీ ప్రారంభోత్సవం సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఒక సందేశం పంపుతూ ఇప్పుడు ఇంజనీరింగ్ సాంకేతిక రంగంలో సాధించబడుతున్న విజయాలు మనయువకుల ఉత్తేజపరచగలవని తాను ఆశిస్తున్నానన్నారు

సభాప్రారంభంలో భారతీయ విద్యాభవనం తరపున శ్రీ కె. ఎం. మున్షీ ప్రధాని నెహ్రూకు స్వాగతం చెప్పారు.



విజయవాడలో ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి కార్యవర్గ సభ్యులతో ఈనెల 19 వ తేదీన కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డి సినిమా పరిశ్రమ సమస్యలను గురించి చర్చిస్తున్నప్పటి ఫొటో

# చలన చిత్రాల ద్వారా జాతీయ సమైక్య సాధన

## నిర్మాతలు కృషి సాగించాలని డాక్టర్ గోపాలరెడ్డిగారి హితవు

### ఫిలిం పరిశ్రమ సమస్యల పరిశీలనకు విజయవాడ సభలో కేంద్ర మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఆగస్టు 19—

చలనచిత్రాలు జాతీయ సమైక్య సాధనకు తోడ్పడాలని కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి నేడిక్కడ చెప్పారు

చలనచిత్ర పరిశ్రమ సలహాసంఘాన్నొకదానిని ఏర్పాటుచేసి, పరిశ్రమలోని సమస్యలగురించి దానితో సంప్రతింపులు జరపాలని తాము యోచిస్తున్నామని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

ఆంధ్రాఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సువారు ఏర్పాటుచేసిన ఒక సభలో శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ, చలనచిత్ర పారిశ్రామికుల సమస్యలను తానింకా అవగాహన చేసుకొనవలసి వున్నదని. ఈ విషయంలో వారు తనకు "విద్యా బోధన" చేయగలరని ఆశిస్తున్నానని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 600 సినిమా థియేటర్లు వున్నవని చలనచిత్ర నిర్మాణం కూడా గత 15 ఏండ్లలో ఉన్నతస్థితికి వచ్చినదని ఆయన అన్నారు,

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు తెలుగు చిత్రాలను ఎన్నిక చేయలేదని అంటున్నారని అయితే మన చిత్రాలలో సాంకేతిక నిపుణత్వం, కథా రచన, నటన మొదలైనవి ఉన్నత స్థాయికి చేరుకొనాలని. ఇక్కడ బాక్సాఫీస్ హిట్ అయిన చిత్రాలు కూడా అక్కడ (అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో) బాగుండక పోవచ్చునని వారు నటన, తదితర సాంకేతిక విలువలకు ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇస్తారని ఆయన అన్నారు.

ఇతర దేశాలతో సాంస్కృతిక వినిమయ ఒప్పందాలను చేసుకొని భారతీయ కళాభివృద్ధికి పాటుపడాలని ఆయన ఉద్బోధించారు.

మిడిఫిలిం విషయంలో మొత్తం దేశమంతా ఆలజరిగానే వున్నదని. ఈ సమస్యను పరిశీలించవలసివుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం చలన చిత్ర పరిశ్రమకు ఇవ్వవలసిన గౌరవాన్ని యిస్తున్నదని. దానికి సంబంధించిన ఏ విషయాన్నయినా తాము సానుభూతితో పరిశీలించగలమని ఆయన హామీనిచ్చారు.

ఫిలింస్ డివిజన్ కార్యాలయాన్ని హైదరాబాద్‌నుంచి విజయవాడకు తరలించాలన్న విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఆర్థిక నిర్వహణ కారణాలవల్ల ఈ మార్పిడి జరగడం సాధ్యంకాదని ఆయన అన్నారు. ఫిలింస్ డివిజన్ సర్టిఫికెట్‌లను మంజూరు చేసే విషయంలో సాంకేతికంగా ఆలస్యం జరగకుండా చేయడానికి తాను ప్రయత్నించగలనని ఆయన హామీ నిచ్చారు.

జాతీయ సమైక్య సాధనకు కూడ చిత్రాలు తోడ్పడాలని ఆయన చెప్పారు.

అంతకు ముందు ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సు తరపున శ్రీ పి. సుబ్బారావు సన్మాన పత్రాన్ని సమర్పించారు.

### మెమొరాండం సమర్పణ

సభకుముందు జరిగిన ఛేంబర్ కార్యవర్గం సమావేశంలో, మంత్రికి ఒక మెమొరాండాన్ని సమర్పిస్తూ సినిమా కార్మికుల, మిడి ఫిలిం మొదలైన వాటి విషయంలో విధించిన కోతను పునరుద్ధరించాలని తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ముడి సరకులలో ప్రత్యేక కోటానియివ్వాలని కోరారు.

ప్రస్తుతం హైదరాబాద్‌లో వున్న ఫిలింస్ డివిజన్ కార్యాలయాన్ని విజయవాడకు తరలించాలని, లేదా దాని శాఖనైనా ఇక్కడ ఏర్పాటుచేయాలని. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి జీవనానికి సంబంధించిన డాక్యుమెంటరీలను తీయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణిలో "చిత్రవాణి" వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి, తెలుగు చిత్రాల కథలను శ్రోతలకు వినిపించవలసి యాలని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయాల నన్నింటిని తాను సానుభూతితో పరిశీలించగలనని మంత్రి చెప్పారు

శ్రీ కాట్రగడ్డ నరసయ్య సందర్భ సమర్పణతో సభ ముగిసింది.

## "అవార్డు" చిత్రాలు

### ప్రదర్శన సౌకర్యాలకై కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 19 — స్థానిక "ఇంటర్నేషనల్ ఫిలిం సొసైటీ" వారు, జాతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో 'అవార్డు' పొందిన చిత్రాలను గురించిన సమాచారాన్ని కేంద్రసమాచార, ప్రసారశాఖవారు తమకు తెలియజేసే మేర్పాట్లు చేయవలసిందని కోరుతూ కేంద్ర సమాచార, ప్రసారశాఖమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డికి మెమొరాండం సమర్పించారు.

ఆ మెమొరాండంలో ఇంకా ఇలా తెలియజేశారు. "చలన చిత్రోత్సవాలలో బహుమతులు పొందిన చిత్రాలను పట్టణ పౌరులు చూచే అవకాశం లేకపోతున్నది అందునిమిత్తం విజయవాడలో యిట్టి సౌకర్యాన్ని కలుగజేసే నిమిత్తం మా సొసైటీ పదిమాసాలకింద స్థాపింపబడింది. ఈ కొద్ది కాలంలోను మేము రెండుసార్లు అవార్డు చిత్రాల ప్రదర్శన కార్యక్రమాలను మేర్పాటు చేశాము. కాని ఈ కార్యక్రమ నిర్వహణలో అనేక ఇబ్బందులకు లోనవుతున్నాము.

"చలన చిత్రోత్సవాలకు సంబంధించిన సమాచారంగాని, అవి యెక్కడ మేర్పాటు చేయబడుతున్నవనిగాని తగిన సమాచారం మాకు తెలియడంలేదు. అందుచేత పై సమాచారాన్ని కేంద్ర సమాచారశాఖ వారు మాకు తెలియజేసే మేర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాము."

### బాలల చిత్రోత్సవ సంఘం మెమొరాండం

స్థానిక బాలల చిత్రోత్సవ సంఘం వారు కేంద్ర మంత్రి డాక్టర్ గోపాలరెడ్డికి ఒక మెమొరాండం సమర్పించారు ఈ మెమొరాండంలో ఇలా తెలియచేశారు: "విజయవాడలో బాలల చిత్రోత్సవ సంఘం 1955 లో స్థాపింపబడింది. చిత్రాలను ప్రదర్శించడానికి నిర్వహణ వ్యయం ఎక్కువైన కారణంగా, ఈ ప్రదర్శనలపై విధించే పన్నును సాధ్యమైన పక్షంలో తీసివేయడానికి సిఫారసు చేయవలసిందిగా కోరుతున్నాము.

"డాక్యుమెంటరీలు, బాలల చిత్రాలను సక్రమంగా అందజేయవలసిందని ఫిలింస్ డివిజన్ (హైదరాబాదు) బ్రాంచి మేనేజరుకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

"ప్రసిద్ధ బాలల చిత్రాలను తెలుగుభాషలోనికి "డబ్" చేసే మేర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాము."

## హైదరాబాద్‌వద్ద విమాన ప్రమాదం

### పైలట్ ఆఫీసర్ మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 19—నిన్న హైదరాబాద్ సమీపంలో జరిగిన ఒక విమాన ప్రమాదంలో పైలట్ ఆఫీసర్ శ్రీ ఆర్. ఎ. రాజాధ్యక్షి మరణించారని రక్షణశాఖ నేడిక్కడ ప్రకటించింది.

ఈ ప్రమాదాన్ని గురించి దర్యాప్తు జరపవలసిందిగా ఆదేశించడం జరిగిందని ఈప్రకటనలో తెలియజేశారు.

## పిచ్చివాని చే ఇద్దరి హత్య

మంగళూరు, ఆగస్టు 19 — ఉరిపిలో మానసికవ్యాధివల్ల బాధపడుతున్న 25 యేళ్ళ వయస్సుగల ఒకయువకుడు మొన్న సాయంకాలం వదనులకత్తితో తన తల్లి డాక్టర్ తల్లలను నరికివేసినట్టు పోలీసులు నిన్న ఇక్కడ తెలియజేశారు.

డాక్టర్ నిద్రపోతూవుండగా ఆయనను పిచ్చివాడు చంపివేశాడని. తర్వాత అతడు తల్లి తలను కూడా నరికివేశాడని పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

## గ్రామీణ పారిశ్రామిక శిక్షణ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18—గ్రామీణ పారిశ్రామిక శిక్షణ కార్యక్రమాలు నిన్నటి నేషనల్ స్థాయిలో సమన్వయం చేయవలసి ఒకే ఒక సంస్థను ఏర్పాటు చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది

# శ్రీ సుహ్రావర్దీ విడుదల

## పాకిస్తాన్ మాజీ ప్రధాని

కరాచీ, ఆగస్టు 19 —పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీని కేంద్ర ప్రభుత్వం ఉత్తరువుల దృష్ట్యా నేడిక్కడ సెంట్రల్ జైలునుంచి విడుదల చేశారు.

శ్రీ సుహ్రావర్దీ ఇక ముందు "విచ్ఛిన్నకర కార్య కలాపాలలో" పాల్గొనబోరన్న విషయంలో ప్రభుత్వానికి సంతృప్తి కలిగిందని ఒక ప్రకటన వెలువడింది.

పాకిస్తాన్ భద్రతకు ముప్పు కలిగించే పనులలో పాల్గొనకుండా నిరోధించడానికి శ్రీ సుహ్రావర్దీని గత జనవరి 31 వ తేదీన అరెస్టుచేయడం జరిగినదని ఈ ప్రకటనలో తెలియజేశారు.

69 ఏండ్ల వయసుగల శ్రీ సుహ్రావర్దీ ఆరుమాసాల మూడు వారాలపాటు కరాచీ సెంట్రల్ జైల్‌లో డిటెన్షన్‌లో వున్నారు.

ఆయనకు జైలులో "ఏ" తరగతి వసతులను కల్పించారు.

శ్రీ సుహ్రావర్దీ 1956-57 సంవత్సరంలో పాకిస్తాన్‌కు ప్రధాన మంత్రిగా వ్యవహరించారు. 1958లో సైనిక శాసనం ఏర్పడేవరకు అవామిలీగ్ పార్టీకి ప్రధాన నాయకులుగా పనిచేశారు.

## కాంగో సైన్యాలపై కటాంగా దాడి

### బ్రిటన్, బెల్జియంల పైఖరి పై కమిటాటూ విమర్శ

లియోపాల్డ్‌విల్, ఆగస్టు 19 — కాంగో కేంద్ర ప్రభుత్వం సైన్యాలపై ఉత్తర కటాంగాలో దాడిజరగడాన్ని బ్రిటన్, బెల్జియంలలో సమర్థించడాన్ని కాంగో అంతరంగిక మంత్రి క్లియోఫాస్ కమిటాటూ నిన్న విమర్శించాడు.

కేంద్ర ప్రభుత్వంతో తిరిగి చర్చలు జరపడానికి ప్రెసిడెంట్ శోంబే లియోపాల్డ్‌విల్ వస్తే అతనిని తాను గృహనిర్బంధంలో పెడతానని బెల్జియన్ నుంచి వచ్చిన వార్తలను ఖండించడానికి ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశాడు.

మొన్న జరిగిన కటాంగాదాడులకు ప్రతీకారచర్యలకోసమేనని ప్రభుత్వం ఆదేశించిందా అని ప్రశ్నించగా, తమ సైన్యాలకు ఆత్మరక్షణలు వున్నాయని, తాము ఎదురుదెబ్బ తీస్తే బ్రిటన్, బెల్జియంలలో విమర్శిస్తున్నారని, అదే పని కటాంగాచేస్తే ఆశీర్వదిస్తారనికమిటాటూ విమర్శించాడు.

కటాంగాలో గతవారం కాంగో సైన్యాలకు, కటాంగా బలాలకు మధ్య తిరిగి ప్రారంభమైన సంఘర్షణలు చల్లారినట్టు అభిజ్ఞవర్గాలవారు తెలియచేస్తున్నారు.

## ఆంటోనీ గిజెంగా

### పరిస్థితి ప్రమాదంగా వున్నట్టు వార్త

లియోపాల్డ్‌విల్, ఆగస్టు 19—నిరాహారదీక్ష కారణంగా చావుకు సిద్ధంగా వున్నట్టు వార్తలు వచ్చినందున కాంగో మాజీ ఉపప్రధాని ఆంటోనీ గిజెంగాను ఇక్కడి ఆసుపత్రికి ఇదిలో చేయవచ్చునని తెలుస్తున్నది.

కాంగో అంతరంగిక మంత్రి క్లియోఫాస్ కమిటాటు పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని తెలుపుతూ, గిజెంగాను వైద్యులు పరీక్షిస్తున్నారని, అవసరమైతే ఆసుపత్రిలో చేరుస్తారని చెప్పారు.

కాంగో ప్రాంతంలోని ఒక ద్వీపంలో గిజెంగాను గత ఎడిమిది నెలలుగా నిర్బంధంలో వుంచారు.

గత మంగళవారం నుంచి ఆహారం తీసుకోనందున గిజెంగా పరిస్థితి ప్రమాదంగా వుందని ఆయన అనుయాయులు పేర్కొన్నారు.

## ప్రపంచ ప్రజలకు శాంతి సౌభాగ్యాలు

### లభించాలని పోపోవిచ్, నికొలయేవ్‌ల సందేశం

మాస్కో, ఆగస్టు 18— భూతలాన్ని మరింత సౌందర్యవంతంగా రూపొందించాలని, మరింత సక్రమంగా నిర్వహించాలన్న దృష్టి

[మిగతా 2 వ కాలంలో]

# సైనిక మార్గాలద్వారా సమస్యల పరిష్కారం

## ఇండియా సుముఖం కాదని రక్షణమంత్రి శ్రీ మీనన్ వివరణ

కోట (రాజస్థాన్), ఆగస్టు 19—

రక్తపాతానికి, సమస్యలను సైనిక మార్గాలద్వారా పరిష్కరించడానికి తనకున్న వైముఖ్యం కారణంగానే కాశ్మీర్ సమస్యను ఇండియా సమితికి నివేదించిందని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు

ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, కొన్ని పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాలు తమ స్వప్రయోజనాల కోసమై పాకిస్తాన్‌తో చేతులు కలిపిన కారణంగా కాశ్మీర్ వివాదం ఇంకా అపరిష్కృతంగా వుందని విమర్శించారు.

తాను ఆక్రమించుకొన్న కాశ్మీర్ భూభాగంనుంచి ఎంత త్వరగా వైదొలగితే తనకు అంత మంచిదన్న నిజయాన్ని పాకిస్తాన్ గుర్తించాలని శ్రీ మీనన్ ప్రకటించారు.

గోవాలో సైనికచర్యను రక్షణమంత్రి సమర్థిస్తూ, మన సోదరులను పోర్చుగీసువారు బానిసలు చేస్తూ వుంటే మనం చూస్తూ కూర్చోలేమని అన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం జరిగిన ప్రధాన సంఘటనలను, ఆ తరువాత ఐక్యరాజ్యసమితి ఏర్పాటును గురించి ఆయన సమీక్షిస్తూ, సామ్రాజ్యవాద దేశాల దురాశవల్లనే అణగారిన దేశాలలో జాతీయోద్యమాలు పెల్లుబికిసాయని ఉద్ఘాటించారు.

మనదేశం రూపురేఖలు దిద్దుకొంటున్న దేశమని. పరాయివారి ఆజ్ఞలను మనం పాలించమని, మన విధానం అలీనమైనదికావి ఒకదేశంపట పక్షపాతంతో కూడివున్నది కాదని శ్రీ మీనన్ ఉద్ఘాటించారు.

ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులు సంప్రతింపులు ప్రారంభించడానికి అనుగుణమైన పరిస్థితులను సృష్టించడానికి భారత ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలపట్ల ఈ తీర్మానంలో సంతృప్తి వ్యక్తీకరించారు.

ఇండియా రక్షణమంత్రి శ్రీ మీనన్, చైనా విదేశాంగమంత్రి చెన్ యీలమధ్య ఇటీవల జెనీవాలో జరిగిన సమావేశాన్ని ఈ తీర్మానంలో ప్రశంసించారు.

ఉద్యోగుల బృందాలు సమర్పించిన నివేదిక ప్రాతిపదికగా సంప్రతింపులు ప్రారంభించడానికి తన అంగీకారాన్ని వ్యక్తపరచడాన్ని చైనా ఇటీవల పంపినలేఖను తాముగుర్తించామని ఆ తీర్మానంలో పేర్కొన్నారు సరిహద్దు సమస్య స్థానిక సమస్య మాత్రమేనని అది ఉభయ దేశాల మధ్య పెద్ద సంఘర్షణకు దారితీయదని, చాన్సు శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనడమే, తమ లక్ష్యమని చైనా ప్రభుత్వం ప్రకటించడం ఈ సంఘర్షణలో ఆశాజనకమైన సూచనని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రశాంత వాతావరణంలో చైనా ప్రభుత్వంతో సంప్రతింపులు ప్రారంభించడానికి భారత ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలంతా బలపరచాలని ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

## వాతావరణంలో అణ్వాస్త్ర పరీక్షలు

### ఒప్పందం మొదటి చర్యను అమెరికా సమర్థిస్తుంటట

న్యూయార్క్, ఆగస్టు 19—వాతావరణంలో అణ్వాస్త్ర పరీక్షలను పరిమితం చేసే ఒప్పందం మొదటి చర్యను బలపరచే విషయాన్ని అమెరికా త్వరగా పరిశీలిస్తున్నదని న్యూయార్క్ టైమ్స్ నేడు ప్రకటించింది. ఇలా బలపరచిన పక్షంలో అమెరికా విధానంలో గమనించ తగ్గమార్పు రావచ్చునని ఆ పత్రిక వ్రాసింది.

అమెరికా పత్రికాన్ని రష్యా ఆమోదించనందున అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందంకుదిరే అవకాశాలు మందకొడిగా కనిపిస్తున్నవని అయితే ఒప్పందం కుదుర్చుకొనాలన్న అమెరికా వైఖరి మారలేదని అధికారులుచెప్పినట్టు పత్రిక ప్రకటించింది.

### శ్రీ విలియం సి. ఫాస్టర్ ప్రకటన

వాతావరణంలో అణ్వాస్త్రపరీక్షలు, రోదసి యాత్రలు, జలాంతర్భాగంలో పరీక్షలకు సంబంధించిన ఒక ఒప్పందం జెనీవా మహాసభలో సూచించబడవచ్చునని అమెరికా నిరాయుధీకరణసంస్థ డైరెక్టర్ శ్రీ విలియమ్ సి. ఫాస్టర్ నేడిక్కడ చెప్పారు.

రష్యా ఒకేసారి ఇద్దరు మానవులను రోదసిలోనికి పంపడంతో ఏదో ఒక రకమైన నిరాయుధీకరణ ఒప్పందం కుదుర్చుకొనడానికి ప్రయత్నాలు జరుగవచ్చునని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

పూనా, ఆగస్టు 19—పూనాకు 8210 కిలోమీటర్ల దూరంలోను, ఫిలిప్పైన్స్ తీరానికి దూరంగా మొన్న శుక్రవారంనాడు జరిగిన మూడవ అణుపరీక్ష వాతావరణ పరిశోధన నాలయంలో రికార్డయింది.

## "గిజెంగా ప్రాణరక్షణకు యత్నించండి"

### ప్రధాని నెహ్రూకు కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 19—కాంగోరిపబ్లిక్ మాజీ ఉపప్రధాని ఆంటోని గిజెంగా ప్రాణాన్ని కాపాడవలసిందిగా కాంగో ప్రభుత్వాన్ని, సమితి ప్రధాన కార్యదర్శిని, సమితి సైన్యాలను సత్వరమే కోరాలని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నేడిక్కడి ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేసింది.

గిజెంగాను అక్రమంగా అరెస్టు చేయడంతో పాట్రిస్ లుమంబాను హత్య చేసిన విధంగానే గిజెంగానుకూడా సామ్రాజ్యవాదులు, వారి చెప్పుచేతలలో వుండేవారు హత్య చేయగలరని హెచ్చరిస్తూ ప్రపంచం నలుమూలలనుండి నిరసనలు వచ్చినవని తీర్మానంలో పేర్కొన్నారు.

## సరిహద్దు సమస్యపై నెహ్రూ విధానం

### కమ్యూనిస్టుపార్టీ సమర్థన

హైదరాబాద్, ఆగస్టు 19—దేశ సరిహద్దులకు రక్షణకు అవసరమైన చర్యలను తీసుకొంటున్నప్పటికి, ఇండియా-చైనా సరిహద్దువివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్న విధానాన్ని, తాము బలపరుస్తున్నామని, కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నేడిక్కడ పేర్కొన్నది.

లడఖ్ ప్రాంతంలోని ఇటీవలి పరిస్థితిని గురించి సమితి తన ఆందోళనను వెలిబుచ్చుతూ, ఏ క్షణంలోనైనా సంఘర్షణ సంభవించే విధంగా ఉభయ దేశాల సేనలు మోహరించి వున్నవని. భారతీయ పైనికులపై చైనావారుకాల్పులు జరిగిన సంఘటన కూడా ఒకటి జరిగినదని ఈ తీర్మానంలో వివరించారు.

## కాంబోడియా ప్రాదేశిక సమగ్రత

### జెనీవా రాజ్యాలకు ప్రిన్స్ సిహనౌక్ విజ్ఞప్తి

నామ్‌ఫెన్, ఆగస్టు 19 — తమ దేశం ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించడంలో సమైక్యం కావలసిందిగా వచ్చేవారాంతంలో జెనీవాలో సమావేశమౌతున్న దేశాలకు తాను విజ్ఞప్తి చేయనున్నట్లు కాంబోడియా రాజు ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ తెలియజేశారు.

మొన్నటాకియో వద్ద పత్రికా గోష్ఠిలో ఆయన మాట్లాడుతూ, కాంబోడియా స్వాతంత్ర్యాన్ని, తాటస్థ్యాన్ని కాపాడ వలసిందిగా అమెరికా, తదితర దేశాలకు విజ్ఞప్తి చేశారు.

గత బుధవారం సియాంఖాతం తీరంలో కాంబోడియా భూభాగంలో ప్రవేశించినట్టు చెప్పబడిన 400 మంది థాయ్ సైనికులు, అమెరికా సైనిక సలహాదారులు. వారిని ప్రతిఘటించడానికి కాంబోడియా సైన్యాలు వెళ్ళగా ఆ రాత్రి అక్కడ నుంచి ఉపసంహరించుకొన్నారని ప్రిన్స్‌సిహనౌక్ తెలియజేశారు.

## బ్రహ్మపుత్ర వరదలు

### డిబ్రూఘర్ పట్టణంలో రోడ్లు జలమయం

డిబ్రూఘర్, ఆగస్టు 19—బ్రహ్మపుత్ర వరద నీరు డిబ్రూఘర్ పట్టణంలోకి ప్రవేశించింది. పట్టణంలో రోడ్లన్నీ ఒకటినుంచి అయిదు అడుగులలోతు ప్రవాహంలో వున్నాయి.

భారీ వర్షాలు, వరదలవల్ల పట్టణ జీవనం చాలవరకు స్తంభించిపోయింది. మార్కెట్‌లో దుకాణాలన్నీ మూసివేయబడినాయి.

నదీ ఒడ్డున రాళ్ళుపోసిన అడ్డుకట్టలు వరద ప్రవాహాన్ని కంటె మెత్తగా వున్నప్పటికి. కలపతో వేసిన అడ్డుకట్టలు మాత్రం మునిగిపోయినవి.

## పెత్తందారు

"ఏ తాత పేరు"




[6 వ కాలం తరువాయి]

లోనేమానవుడెప్పుడు ఆలోచిస్తూ వుంటాడని సోవియెట్ రోదసి యాత్రికులు ఆండ్రియన్ నికోలయేవ్, పావెల్ పోపోవిచ్‌లు నేడిక్కడ అన్నట్టు "టాస్" వార్తాసంస్థ ప్రకటించింది.

తాము రోదసిలో వుండగా శుభాకాంక్షలను తెలిపిన ప్రపంచ ప్రజలకు కృతజ్ఞత తెలియజేస్తున్నామని, తమ విజయాన్ని ఆకాంక్షించిన వారిని అభిన దిస్తున్నామనివారు చెప్పారు

ప్రపంచ ప్రజలు శాంతి, సౌభాగ్యాలతో తులతూగాలని వారు తమ అభినందనలో తెలియజేశారు.

# ధరవరలు

## లోకల్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 20

| | |
|---|---|
| విజయవాడలో : | |
| బంగారం పాట్లా (10 గ్రాములు) | 127 50 |
| .. మాసా | 127-00 |
| సవరన్ | 100.26 |
| వెండి 1 కి॥ గ్రా॥ | 213-00 |
| .. 10 గ్రా॥ | 2.20 |
| వజీరావులో : బంగారం రెడీ | 130-00 |
| ఫార్వర్డ్ | 128 00 |
| సవరన్ | 99.50 |
| వెండి 1 కి॥ 11 గ్రా॥ | 220-00 |
| వెండి 10 గ్రా॥ | 2-25 |
| కలకత్తాలో : వెండి రెడీ | 214-90 |
| వెండి ఫార్వర్డ్ | 214-90 |
| సవరన్ | 99.00 |
| బొంబాయిలో : బంగారం రెడీ | 127-50 |
| ఫార్వర్డ్ | 126-70 |
| సవరన్ | 97-75 |
| వెండి రెడీ | 216 05 |
| ఫార్వర్డ్ | 217-30 |

## బొంబాయి మార్కెట్

| | |
|---|---|
| ఆముదం | 68 75 |
| వేరుశనగ | 244-00 |
| అవిసెగింజలు | 41-50 |
| వత్తిగింజలు | 105-00 |

## కొబ్బరికాయలు (1000)

| | |
|---|---|
| విజయవాడలో కొత్తవి | 178-00 |
| పాతవి | 200-00 |
| రాజమండ్రిలో కొత్తవి | 165-00 |
| పాతవి | 192-00 |
| అమలాపురంలో : కొత్తవి వెయ్యి | 152-00 |
| పండువి " | 175-00 |
| పాలకొల్లులో | 165-00 |

## అంబాజీపేట కురిడీకాయ ధరలు

| | |
|---|---|
| గండేరా (1000 కి) | 273-00 |
| గండేరా విస్కాయ | 227-00 |
| గట్టగటా " | 265-00 |

## గోతాముల ధరలు

| | |
|---|---|
| గోతాములు 100 కి : డి.డబ్ల్యు. | 131-00 |
| ఫార్వర్డ్ ఆగస్టు | 113 00 |
| బారన్లు 100 కి : | 110-00 |

# నూజివీడు తాలూకా యువజన కాంగ్రెసు

## నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హనుమాన్ జంక్షన్, ఆగస్టు 20— ఈ నెల 12 వ తేదీన నూజివీడులో నిర్వహించిన నూజివీడు తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన యువజన కాంగ్రెసు కార్యవర్గం ఎన్నికలలో ఈ క్రింది వారిని ఎన్నుకొనినట్టు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ వరదాచార్యులు ప్రకటించారు.

వట్టిన యువజన కాంగ్రెసు కార్యవర్గానికి ఎన్నికైనవారు :

ప్రధాన కార్యదర్శి : కె. వి. రామారావు. కార్యదర్శులు : ఎ. సత్యనారాయణ. పి. సింహాచలం. సభ్యులు: టి. పార్థసారథి, కె. సుబ్బారావు, కె. వెంకటేశ్వరరావు, యం. సుబ్రహ్మణ్యం. యం. కృష్ణ, ఆర్. వీరాస్వామి, యస్. యమ్. ఎ. భాషా, వి. అప్పారావు.

తాలూకా కార్యవర్గానికి ఎన్నికైనవారు:

ప్రధాన కార్యదర్శి : వి గాంధీ. కార్యదర్శులు. యం. పరవస్సుదాసు, కె. కుటుంబరావు. సభ్యులు: కె. రామారావు యస్. వెంకటాద్రి, యన్. సత్యనారాయణ, వి. నారాయణ, పి. కృష్ణయ్య, షేక్ మస్తాన్, జి. రాధాకృష్ణ, ఎ. రామారావు. జిల్లా ప్రతినిధులుగా ఆర్. శ్రీనివాసరావు. కె. వెంకటేశ్వరరావుగార్లను ఎన్నుకొన్నారు.

# రాజమండ్రి పొగాకు వర్తకసంఘం

రాజమండ్రి. ఆగస్టు 20 — ఆగస్టు 15 వ తేదీన పొగాకువర్తకసంఘ సర్వసభ్య సమావేశం శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి నివేదిక శ్రీ పల్లా నరసింహారావు సమర్పించారు. క్రిందటి సంవత్సరం జమాఖర్చులు అంగీకరించారు.

నూతన సంవత్సరానికి శ్రీ కొవ్వూరి నాగిరెడ్డిని తిరిగి అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. శ్రీ కోళ్ళ వీరాస్వామి ఉపాధ్యక్షులు, శ్రీ పరిశల తాతబ్బాయి కార్యదర్శి. శ్రీ పల్లా నరసింహారావు సహాయ కార్యదర్శి. శ్రీ ఆనాపు పకీరు కోశాధికారిగాను. శ్రీయుతులు కాతర్లమూడి రామమూర్తి రాజు. కేతిసిటి వల్లభరావు, కాట్న వీరభద్రుడు, గుళ్ళపల్లి సీతారామయ్య అడ్డాల రామరాజు, కోనా బాపనయ్య, కంకటాల సుబ్బయ్యగార్లను సభ్యులుగా ఎన్నుకున్నారు.

# అప్పరాజుపేట పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 20 —కడప జిల్లా రాజంపేట తాలూకాలోని, అప్పరాజుపేట పంచాయతీ అధ్యక్షపదవి నుంచి షేక్ సమీర్ బాషాను తొలగించినట్టు ఈనెల 18 వ తేదీ గజెట్‌లో ప్రచురించారు.

# సహకార మార్కెటింగ్ సొసైటీలు

## ముఖ్యంగా పేదలకు ఉపయోగపడాలని నెల్లూరులో శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

నెల్లూరు, ఆగస్టు 20 — నెల్లూరు జిల్లా అల్లూరు గ్రామంలో కో - ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ తరపున సుమారు లక్ష రూపాయల ఖర్చుతో నిర్మించిన ధాన్యాగారాలకు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సొసైటీ పేదలకు చాల సహాయపడుతుందని, దీనిని పేద ప్రజలు ఉపయోగించుకోవలెనని, దీని డైరెక్టర్లు పేదలకు సహాయం చేయవలెనని ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

సొసైటీ తరపున శ్రీ నూకలపాటి వెంకటరెడ్డి ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి, అల్లూరు పంచాయతీ తరపున ఇరిగేషన్, విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారికి స్వాగత పత్రం సమర్పించారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అల్లూరు గ్రామంలో మేటూరు పేరారెడ్డి స్మారక జిల్లా కోళ్ళ పెంపక భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రంలో దాదాపు 1,500 కోళ్ళను పెంచుతున్నారు.

శ్రీ రామకృష్ణ హయ్యర్ సెకండరీ పాఠశాలలో నూతన శాస్త్ర పరిశోధనశాల భవనాన్ని కేంద్ర రేడియో, సమాచార మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

అంతకుముందు పాఠశాల బాలికలు కుమారి ఎం జయమ్మ, కుమారి ఎన్. ఆదిలక్ష్మి వెంకటేశ్వర సుప్రభాతం ప్రార్థన చేశారు. శ్రీ ఆదినారాయణరెడ్డి మంత్రుల గౌరవార్థం విందు చేశారు.

# హెడ్మాస్టర్లకు శిక్షణా తరగతులు

## కృష్ణాజిల్లాలో ఏర్పాటు

బందరు, ఆగస్టు 20—కృష్ణాజిల్లా లోని పరిషత్తు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బోధనావిషయంలోనేగాక, శలవులు మంజూరు చేయడం, పాఠశాల రిజిస్టర్లు పూర్తిచేసే విధానాలపై శిక్షణ తరగతులను ఏర్పాటుచేశారు. ఈ శిక్షణ తరగతులను పరిషత్తు విద్యాశాఖ ఉప కార్యదర్శి శ్రీ వి. వెంకయ్య నిర్వహిస్తున్నారు.

ఇప్పటివరకు అవనిగడ్డ, పుయ్యూరు, గుడివాడ, విజయవాడలలో శిక్షణ తరగతులు పూర్తి అయినాయి. నూజివీడు, జగ్గయ్యపేట, తిరువూరు, కైకలూరు, నందిగామ ప్రాంతాలలో త్వరలో యీ శిక్షణ తరగతులు ప్రారంభిస్తారు.

ఈ తరగతులు ఏర్పాటు చేయడంద్వారా ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలల కార్యాలయాలకు సంబంధించిన కార్యక్రమాలు తేలికగా పూర్తిచేసుకుంటున్నారు.

# పల్నాడు తాలూకా యువజన కాంగ్రెసు కార్యవర్గం

గురజాల, ఆగస్టు 20—ఈనెల 13 వ తేదీన జరిగిన పల్నాడు తాలూకా యువజన కాంగ్రెసు సర్వసభ్యసమావేశంలో ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు బుర్రి వీరారెడ్డి (ప్రధాన కార్యదర్శి), కోంక్రు వెంకయ్య. తెప్పాల పుండరీకాక్షరెడ్డి (సహాయ కార్యదర్శులు). బయ్యనప్రగడ రాధాకృష్ణమూర్తి (జిల్లా కార్యవర్గ ప్రతినిధి), పి. వెంకటేశ్వర్లు (జిల్లా కార్యవర్గ ప్రతినిధి), వి. పిచ్చిరెడ్డి, సయ్యద్ అబ్దుల్ నబీ సాహెబ్, మిత్తింటి పుల్లయ్య, ఎ. రామకృష్ణారెడ్డి, కె. పురుషోత్తం టి. అనంతరామయ్య (కార్యవర్గ సభ్యులు).

# బందరులో నిలిపివేసిన నాట్యసమాజం పునర్నిర్మాణం

బందరు, ఆగస్టు 20 — శ్రీ బాపుజీ నాట్య మండలిని శ్రీఅక్కిపల్లి కుటుంబరావు 1948 లో స్థాపించి, అనేక నాటక ప్రదర్శనలిచ్చి ఆర్థిక మాంద్యంవల్ల సమాజాన్ని నిలిపివేశారు.

మరల తిరిగి బాపుజీ ఆశయాలు, ఆశయాలు ప్రజలలో ప్రచారం చేయడానికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా. ఈ సమాజాన్ని పునః ప్రారంభించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కొడాలి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీకుందా పిచ్చయ్య సభికులకు స్వాగతం చెబుతూ, సమాజ లక్ష్యాలను వివరించారు

ఈ సమావేశానికి స్థానిక నటీనటులు చాలామంది హాజరయ్యారు.

## శ్రీ పళ్ళంరాజు

హైదరాబాద్, ఆగస్టు 20—రాష్ట్ర పనిగణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎమ్. పళ్ళంరాజు ఈ నెల 28 వ తేదీ సాయంత్రం 6-45 గంటలకు ఇక్కడనుంచి విమానంలో ఢిల్లీ వెడతారు. ఆయన సెప్టెంబర్ రెండవ తేదీ ఉదయం 9 25 గంటలకు హైదరాబాద్ తిరిగి వస్తారు.

విజయవాడ రేడియో స్టేషను నుంచి "వివిధభారతి" కార్యక్రమాల రిలేకు ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ గోపాలరెడ్డి.

# నందమూరు ప్రాథమిక పాఠశాల నూతన భవనాలు

## శ్రీ జె. వెంగళరావుచే ప్రారంభోత్సవం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 20-నందమూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనానికి ఖమ్మంమెట్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జె. వెంగళరావు (ఎం. ఎల్. ఎ) ఈ నెల 10 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎం. తిమ్మరాజు ఈ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎం. హెచ్. ప్రసాద్ (ఎం. ఎల్. ఏ) పి. సత్యనారాయణ(పెంటపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు). కె వి. రామకృష్ణరావు(పెంటపాడు సమితి బి.డి.ఓ) డి. రామారావు (నందమూరు పంచాయతీ అధ్యక్షులు) ఈ సభలో ప్రసంగించారు.

సుమారు 12,400 రూపాయల ఖర్చుతో నిర్మింపబడిన ఈ భవనానికి ఎక్కువ మొత్తం నందమూరు గ్రామ ప్రజలు విరాళం ఇచ్చారు. పెంటపాడు పంచాయతీ సమితి ఆరువేలు ఇచ్చింది.

# బందరులో వ్యభిచార గృహాలపై దాడి: 12 మంది అరెస్టు

బందరు, ఆగస్టు 20—బందరు చిమ్మనగిరి పేటలోని వ్యభిచార గృహాలపై రాబర్ట్‌సన్ పేట పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె రాజమోహనరావు దాడి చేసి, 12 మందిని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

పేటిపల్లి కృష్ణవేణి, దొర్ల నారాయణమ్మ, అద్దేపల్లి లక్ష్మి. కాజుల మరియమ్మ, కోసదల సూర్యకుమారి, తోట లక్ష్మి, కొడాలి లక్ష్మి, కొడాలి చిట్టెమ్మ, గండ్రపల్లి నాంచారమ్మ, ఆపన వెంకట సుబ్బారావు, మానేపల్లి వెంకట సుబ్బారావు. మానేపల్లి వెంకట జనవయ్య, చిన్నకోట మల్లికార్జునరావులు రోడ్డుకు అడ్డంగా నిలబడి, పచ్చిపోతేవారిని వ్యభిచార వృత్తికి ప్రోత్సాహిస్తున్నారనే నేరంపై ఐ. పి. సి.294 సెక్షన్ క్రింద కేసులు నమోదుచేసినట్టు కూడా తెలుస్తున్నది.

# గుడివాడలో కొత్త నాటక సమాజానికి ప్రారంభోత్సవం

గుడివాడ, ఆగస్టు 20— ఈ నెల 15 వ తేదీన గుడివాడ, శ్రీ కృష్ణరాయ కళాసమితి, నాటక సమాజానికి శ్రీ పోకల ధనంజయరావు నాయుడు. (స్పెషల్ డిప్యూటీ కలక్టరు) ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ జొన్నలగడ్డ రామచంద్రరావు రచించిన "సంకెళ్లు" అనే చారిత్రాత్మక నాటకాన్ని ప్రదర్శించడానికి సంఘం వారు నిశ్చయించారు

శ్రీయుతులు రామప్రభు, చిన్నకోట మాధవరావు. మల్లంపల్లి రాజమల్లిఛార్జునుడు, కాకాని నరసింహారావుగార్లు నాటక కళను గురించి వుపన్యసించారు. తదుపరి కళాసమితివారు తేనీటివిందు చేశారు.

# శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రికి సన్మానం

రాజమండ్రి, ఆగస్టు 20 — ప్రముఖ కళాసేవకుడు శ్రీ బుగ్గా పాపయ్య శాస్త్రి సన్మానం ఆగస్టు 25, 26 తేదీలలో జరగనున్నది.

శ్రీ నిలంరాజు వెంకటశేషయ్య సన్మాన సభకు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నగరాలలోని సంగీతవిద్వత్ మహాసభల కార్యకర్తలు సమావేశాలలో పాల్గొంటారు. నాళంవారి సత్రంలో ఈ సన్మానోత్సవం ఏర్పాటు చేస్తున్నారు.

# నిజామాబాద్‌లో విద్యార్థుల సమ్మె

## ఉపాధ్యాయుల నియామకంలో ప్రభుత్వ ఉదాసీనతపట్ల నిరసన

నిజామాబాద్, ఆగస్టు 20—పాఠశాల తెరచి మూడు నెలలుకావస్తున్నా 8, 11 తరగతులకు ఇంగ్లీషు, లెక్కలు చెప్పుటకు ఇంతవరకు ఉపాధ్యాయుల నియామకం జరుగలేదని, అందుకు కారణం ఉపాధ్యాయుల కొరతేనని, ఈ విషయమై ఇంతవరకు పైఅధికారులు ఎట్టిశ్రద్ధ తీసుకోలేదని అందుకు నిరసనగా స్థానిక ప్రభుత్వ బహుళార్థసాధక ఉన్నత పాఠశాలలో ఆయా తరగతుల విద్యార్థులు ఇటీవల సమ్మెచేశారు.

"ఉపాధ్యాయుల కొరత తీర్చండి" అనే నినాదంతో పట్టణంలో ఊరేగింపు జరిపి, పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఒక మెమొరాండం సమర్పించారు.

స్థానిక బాలికోన్నత పాఠశాలలో కూడ ఉన్నత తరగతులకు ఉపాధ్యాయుల కొరతవల్ల యింతవరకు కొన్ని పాఠాలు ప్రారంభింపబడలేదు.

# విజయవాడ రైస్ అండ్ ఆయిల్ మిల్స్ అసోసియేషన్

విజయవాడ, ఆగస్టు 20 — ఈ నెల పదవ తేదీన స్థానిక రైస్ అండ్ ఆయిల్ మిల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అసోసియేషన్ కార్యాలయంలో శ్రీ చెరుకూరి అంజయ్య అధ్యక్షతను జరిగింది.

1961-62 సంవత్సరం ఆడిట్ రిపోర్టును సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. కొత్త సంవత్సరానికి ఈ క్రింది వారిని కార్యనిర్వాహకవర్గంగా ఎన్నుకొన్నారు : అధ్యక్షుడు : శ్రీ కొల్లిపర వరాహ నరసింహమూర్తి, ఉపాధ్యక్షుడు : శ్రీ అనుమోలు శేషగిరిరావు, కార్యదర్శి : శ్రీ అట్లూరి వెంకట్రామయ్య.

# "విద్యార్థులు ప్రణాళికల పట్ల ఆసక్తి చూపాలి"

## కాకినాడ సభలో శ్రీ పి. ఎస్. వి. రావు ఉద్బోధ

కాకినాడ, ఆగస్టు 21— పంచవర్ష ప్రణాళికల ప్రాంతీయ శాఖాధికారి శ్రీ పి. యస్. వి. రావు ఈ నెల 10 వ తేదీన తాళ్ళరేవుపంచాయతీ సమితిలోని మల్లవరం, తాళ్ళరేవు, గురజనపల్లి గ్రామాలలో పర్యటించారు.

తాళ్ళరేవులో సమితి ప్రచార కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అక్కడ యువజన క్లబ్‌కు ఆయన ప్రారంభోత్సవంచేసి గ్రామసౌభాగ్యానికి ఐక్యతతో కృషి చేయవలసిందిగా యువకులకు ఉద్బోధించారు.

మల్లవరం గ్రామంలో యువజన సంఘ సభ్యులను ఇతర ప్రముఖులను కలుసుకొని గ్రామ సమస్యలపై వారితో చర్చించారు. 6,100 రూపాయల ఖర్చుతో "కమ్యూనిటీ హాల్" నిర్మించడంలో యువజనసంఘం చేసిన కృషిని ఆయన అభినందించారు.

గురజనపల్లిలో శ్రీ పి. ఎస్. వి. రావు మహిళా సమాజం. పట్టణ నేత కేంద్రం. యువజన క్లబ్‌లను దర్శించారు.

ఆ రోజు సాయంకాలం శ్రీ పి. ఎస్. వి. రావు కాకినాడలోని పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో ఉపన్యసిస్తూ, విద్యార్థులు ప్రణాళిక కార్యక్రమాలపై ఆసక్తి చూపాలని ఉద్బోధించారు. ఈ సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీరాము అధ్యక్షత వహించారు. ఆర్థిక శాస్త్రంలో ప్రధానాధ్యాపకుడు శ్రీ వి. ఎస్. ఆర్. కీర్తి అతిథిని విద్యార్థులకు పరిచయం చేశారు. అనంతరం జరిగిన "ప్లానింగ్ ఫోరం" చర్చలలో పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ ఎం. శ్యామలరావు, జిల్లా పొదుపు ఉద్యమ అధికారి శ్రీ బి. శేషరావు ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీ ఆర్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్, ఆగస్టు 20—కృష్ణాజిల్లా దివి తాలూకాలోని ఉప్పలపాలెంలో స్థానిక ప్రజల ప్రవర్తన కారణంగా కల్లోల పరిస్థితి ఇంకా కొనసాగుతున్నందున ఆగస్టు 16 వ తేదీ నుంచి మరిమూడు మాసాల వరకు అదనపు పోలీసు బలాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఉత్తరువు చేశారు

# పెడనలో నర్సరీ స్కూలు ఏర్పాటు

## శ్రీమతి షరీన్ కరీంచే ప్రారంభోత్సవం

బందరు, ఆగస్టు 20 — కృష్ణాజిల్లా పెడనలో పంచాయతీ ఆధ్వర్యాన నర్సరీ స్కూలు (బల్వాడే సెంటరు) కు కృష్ణాజిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి షరీన్ కరీం ప్రారంభోత్సవం గావించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభకు గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు అధ్యక్షత వహించారు పెడనగ్రామంలో మంచినీటి సరఫరాకు పథకాలు రూపొందించామని, లక్షరూపాయలు ప్రభుత్వం అప్పును కోరామని అందుకు కలెక్టరుగారు సిఫారసు చేయాలని శ్రీ నిరంజనరావు కోరారు.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం సభను ప్రారంభిస్తూ, బందరు ప్రక్కనే ఉన్న పెడనకూడా ముందు ముందు మునిసిపాలిటీలోకలిస్తే ఆంధ్రరాజధాని హైదరాబాదువంటి నగరంగాబందరు రూపొందగలదని కృష్ణాజిల్లాను పెడన "పెద్దన్న"గా ముందుకు తీసుకువెళ్ళాలని అన్నారు. సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు తమ సమితిలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు

పెడన అభివృద్ధి పథంలో అడుగిడాలని కాంక్షిస్తూ వ్రాసిన పద్యాలను శ్రీ పింగళి వెంకట లక్ష్మీనరసింహారావు పఠించారు.

అంతకు ముందు శ్రీ యెర్ర కోటయ్య సభికులకు స్వాగతం చెప్పారు.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ విపూర్ణచంద్రరావు కూడా ప్రసంగించారు.

పెడన పంచాయతీ అధ్యక్షులు శ్రీ కారెల్ల వెంకట సుబ్బారావు వందన సమర్పణ గావించారు.

# విజయవాడ మునిసిపల్ ఎన్నికలు

విజయవాడ, ఆగస్టు 20— విజయవాడ మునిసిపల్ ఎన్నికలలో 18వ వార్డులో పోటీ చేయడానికి పట్టణ అభివృద్ధి సమితి ఎన్నికల సంఘం శ్రీ వి. రామన్నపంతులును తన అభ్యర్థిగా నిర్ణయించింది.

11 వ వార్డునుంచి పోటీచేసే శ్రీ కె. ఆశీర్వాదంను, 20 వ వార్డునుంచి పోటీ చేసే శ్రీ దమ్మాలపాటి రామారావును, 22 వ వార్డునుంచి పోటీ చేసే శ్రీ కానూరి శ్రీ శంకరరావును బలపరచడానికి కూడా అభివృద్ధి సమితి నిశ్చయించింది.

# ఆకాశవాణి

## బుధవారం, ఆగస్టు 22

(శక 1884 శ్రావణ 31)

### విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం. 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుంచి రిలే). 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీతశిక్షణ. 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 11-30 రాష్ట్రగానం. 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుంచి రిలే). 12-30 కార్మికుల కార్యక్రమం : విశాఖపట్నం శ్రామికవాడ అల్యూమినియం వస్తువుల తయారీ - ప్రసంగం : సి. శ్రీహరిరావు. 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుంచి రిలే). 1-30 మణిమాల : ఇతర ప్రాంత సంగీతం - ఒరిస్సా. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమం: శ్రీకృష్ణ జననం-హరికథా కాలక్షేపం: గొర్తి కొండయ్యశాస్త్రి. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 బొమ్మరిల్లు పాటలు: వింజమూరి శివరామరావు బాలగేయాలు. 7-45 లలిత సంగీత : పి. బి. శ్రీనివాస్; లక్ష్మి. 8-00 నాటిక (హైదరాబాద్ నుంచి రిలే). 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 లలిత సంగీతం : ఆర్. బాలసరస్వతి, 9-30 ఆంగ్ల ప్రసంగం, 9-45 ఢిల్లీనుంచి రిలే, 11-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

### హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని : కృష్ణలీలా తరంగిణి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ. 7-30 బాల్‌గుడి జి. జయరామన్ : వయొలిన్; పాల్లాట్ రమ : మృదంగం. 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ. మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు : నేను చదువుకొన్న రోజులలో ప్రసంగం: హిందీ పాఠం : వి. సుబ్బారావు. 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే). 1-00 మహిళా సమాజం : కంసునితో దేవకీదేవి ప్రసంగం-వి. లలితాదేవి. 1-30 డి. వి వలూస్కర్ : బయోల్. 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ బి వలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 7-00 తెలుగులో వార్తలు, 7-30 శ్రోతలు కోరిన పాటలు. 8-00 చెడకొట్టాయిన తీగ : నాటిక - రచన : తోట వెంకటాద్రి. 8-30 ఆంగ్ల ప్రసంగం. 8-40 రాగరంజని : హిందోళం-సమర్పణ : పి. కుప్పుస్వామి. 8-55 పార్లమెంటులో ఈవేళ. 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 ఆంగ్ల ప్రసంగం, 9-45 ప్రత్యేక సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుంచి రిలే). 11-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

### హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 8-00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె. 12-10 వి. సరస్వతి : వీణ. 12 30 హైదరాబాద్ ఎ వలె. 2-00 ఎన్. ఎస్. శ్రీనివాసన్ : వేణువు. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 భక్తి సంగీతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-30 కె. ఎస్ నారాయణస్వామి : వీణ. 8-00 మధుర గీతం. మ॥ 1-30 గానమంజరి, 2-10 ఉన్నత పాఠశాలలకు. సా॥ 5-30 ఎ. ముత్తయ్య : వీణ. 8 00 రుక్మిణీ కల్యాణం: సంగీత రూపకం-నిర్వహణ : ఎస్. శ్రీనివాసరావు. 9-00 చిదంబరం ఎస్. రాజారామన్. 9-30 క్షేత్రయ్య పదాలు : టి. బృందం; టి. ముక్త. 9-45 ప్రత్యేక సంగీత కార్యక్రమం-రవిశంకర్ : సితార్; డి. కె. పట్టమ్మాళ్ : గాత్రం; టి. సుబ్రహ్మణ్య పిళ్ళై : నాదస్వరం. (1961-62 సం॥ సంగీత నాటక అకాడమీవారిచే బహుమతినొందినవారి కచేరీ, ఢిల్లీ నుంచి రిలే). 11-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

### మద్రాసు-బి

211.3 మీ (1,420 కిలోసై)

ఉ॥ 6-45 మద్రాసు ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 వాద్య గోష్ఠి. 7-30 మద్రాస్ ఎ వలె. 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 1-00 కదంబం, 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మదురగీతం, 2-10 మద్రాస్ ఎ వలె. సా॥ 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-00 ఆంగ్లమున వార్తలు, 6-20 కదంబం, 7-00 తెలుగులో వార్తలు. 7-15 బృందగానం, 7-30 పైంతివీ : రాగవిశ్వక్రం-ఎస్. రామనాథన్. 7-45 మన ప్రణాళిక సమస్యలు : ఎగుమతి పన్నుకం- వసంగం : జె వి. సోమయాజులు, 8-00 చెడకొట్టాయిన తీగ : నాటిక (హైదరాబాద్ నుంచి రిలే), 8-30 నేదునూరి కృష్ణమూర్తి 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 ఆంగ్ల ప్రసంగం (ఢిల్లీ నుంచి రిలే), 10-30 ప్రసారసమాప్తి

# మహమ్మద్ పురంలో జిల్లా పరిషత్తు హైస్కూలు

## కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డిచే నూతన భవనానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 20—ఇక్కడికి సుమారు 25 మైళ్ళ దూరంలో వున్న మహమ్మద్‌పురంలో జిల్లాపరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూల్ నూతన భవనానికి కేంద్ర రేడియో, సమాచార శాఖ మంత్రి డాక్టర్ బి గోపాలరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ గోపాలరెడ్డి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, ఈ విద్యావంస్థకు విరాళమిచ్చిన శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి ప్రజాసేవా దృక్పథానికి తమ అభినందనలు తెలియజేశారు.

మన దేశం స్వాతంత్ర్యాన్ని సాధించిన నాటినుంచి సామాజిక, ఆర్థిక పునర్నిర్మాణంలో పురోగమిస్తున్నదని, ఈ పురోగమనాన్ని శీఘ్రతరంచేసే సంకల్పంతో గ్రామీణ ప్రజలు దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలలో ఉత్సాహంతో పాల్గొనే నిమిత్తం పంచాయతీ రాజ్య విధానం ప్రవేశపెట్టబడిందని డాక్టర్ రెడ్డి వాక్రుచ్చారు.

స్కూల్ భవనాన్ని 1.85 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు. హాస్టల్ భవనాన్ని రెండు లక్షల వ్యయంతో నిర్మించడానికి తలపెట్టారు.

నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి స్వాగతోపన్యాసమిస్తూ, ఈ హైస్కూల్‌వల్ల ఆత్మకూరు తాలూకాలోని వెనుకబడిన ప్రాంతాలవారి అవసరాలు తీరగలవని చెప్పారు.

ఈ హైస్కూల్ భవనంలో ఏర్పాటు చేసిన శాస్త్రీయ పరికరాల ప్రదర్శనానికి రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# విజయవాడలో "వాటర్ మీటర్ల" దొంగతనం

## స్పెషల్ ఆఫీసర్ విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 20— విజయవాడ మునిసిపల్ ప్రాంతంలో అనేక చోట్ల వాటర్ మీటర్లు దొంగిలింపబడుతున్నట్టు ప్రజల వద్దనుంచి ఫిర్యాదులు వస్తున్నవని తెలియజేస్తూ మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు కొన్ని సూచనలు చేశారు.

వీటిని సాంకేతిక పరిజ్ఞానం వున్న

## ఎన్నికల వివాదాల విచారణ

### హైకోర్టుమాజీన్యాయమూర్తితో ఎలక్షన్ ట్రిబ్యునల్ నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— ఎన్నికల వివాదాలకు సంబంధించిన కొన్ని ముఖ్యమైనవాటిని విచారించే నిమిత్తం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారిని ఒకే సభ్యునితో కూడిన ఎలక్షన్ ట్రిబ్యునల్‌గా నియమించారు. ఈ కేసులలో ప్రభుత్వభాగం మంత్రులకు వ్యతిరేకంగా పెట్టబడినవే వున్నాయి.

రాష్ట్ర ప్లానింగ్ మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి, కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ పై పెట్టబడిన కేసులను ఈ నెల 17వ తేదీన ట్రిబ్యునల్ విచారణ ప్రారంభించింది. శ్రీ చెన్నారెడ్డి కేసు విచారణను ఈ నెల 27వ తేదీకి, శ్రీ మొహియుద్దీన్ కేసు విచారణను సెప్టెంబర్ 4వ తేదీకి వాయిదా వేశారు.

రాష్ట్రమంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ సుబ్బారెడ్డి ప్రభృతులపైన, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, శ్రీ వి. రామచంద్రరావులపైన పెట్టబడిన కేసుల విచారణ నేడు ప్రారంభింపబడు.

## తెనుపారిశ్రామిక అభివృద్ధి సంస్థ

### డైరెక్టరుపై ఆరోపణలు అసమంజసమని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20— జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ సంఘ ప్రతికూల యోజనాలు గల సంస్థగా తయారైనదన్న రోపణను పరిశ్రమల శాఖ స్టేట్ మంత్రి శ్రీ నందా కనుంగో మొన్న లోకసభలో చారు.

ఆహ్వానంపై జీతం భత్యం లేని కార్యక్రమాలను నిర్వహించే డైరెక్టర్లపై ఇటువంటి ఆరోపణలను యం అసమంజసమని ఆయన అన్నారు.

అంతకుముందు పరిశ్రమల అభివృద్ధి పథకాన్ని వార్షిక నివేదికలపై శ్రీ రామ రతన్ చర్చను ప్రారంభిస్తూ, సంస్థను లక్ష్యంతో ఏర్పాటు చేశారో, ఆ లక్ష్యాలలో విఫలం అయ్యారని అన్నారు. సంస్థ కార్యకలాపాలు మెరుగుపడని పక్షంలో దీనిని మూసి వేయాలని, లేదా దాని నిర్వహణను మరొకరికి అప్పగించాలని శ్రీ డి. సి. శర్మ సూచించారు.

దీనిపై శ్రీ కనుంగో సమాధానమిస్తూ సంస్థ డైరెక్టర్ల విధి నిర్వహణ విషయంలో తృప్తి కలిగినదని, సంస్థ పరిస్థితిని మెరుగుపరచడానికి అంతరాల సంఘం చేసిన సిఫారసుల నన్నింటిని ప్రభుత్వం మోదించినదని చెప్పారు.

---

హైదరాబాద్, ఆగస్టు 20— దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర రజతజయంతి మహోత్సవాల సందర్భంలో జరగవున్న "హిందీ పరిజ్ఞ" పరీక్షకు హాజరు తీసుకొనే గడువును ఆగస్టు 20 వ తేదీ నుంచి సెప్టెంబరు 10 వ తేదీ వరకు పొడిగించినట్టు రజతజయంతి సమితి కార్యదర్శి ప్రాన్నారు.

పరీక్ష తేదీలలో ఎట్టి మార్పు లేదని, అక్టోబరు రెండవ తేదీనుంచి 9 వ తేదీవరకు ఏదైన ఒక రోజున జరుగునని కూడా ఆయన తెలియజేశారు.


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-ప్రాజెక్టు డిపార్ట్‌మెంట్

### శ్రీశైలం హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టు

బిల్డింగ్ స్కీము పెంపరరీ రెసిడెన్షియల్ క్వార్టర్సు.

### టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీరువారిచే గుంటూరులో వారి ఆఫీసునందు ది. 24-9-62 సాయంత్రం 4 గంటలవరకు తీసికొనబడును.

| గ్రూపు నెంబరు | పని పేరు | ప్రథమ ధరావతు రు. | అదనపు ధరావతు రు. | కాల పరిమితి |
|---|---|---|---|---|
| 1. | సూపరింటెండింగ్ ఇంజినీరు టైపు క్వార్టర్సు- 1 నెంబరు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు టైపు క్వార్టర్స్-2 నెంబర్లు, అసిస్టెంటు ఇంజినీరు టైపు క్వార్టర్స్-2 నెంబర్లు. "A" టైపు ట్విన్ క్వార్టర్స్-2 నెంబర్లు. | 4250 | 4250 | 6 మా॥ |
| 2. | "A" టైపు ట్విన్ బ్లాకులు - 10 నెంబర్లు. | 5750 | 5750 | 4 మా॥ |
| 3. | "A" టైపు ట్విన్ బ్లాకులు - 10 నెంబర్లు. | 5750 | 5750 | 4 మా॥ |
| 4. | "A" టైపు ట్విన్ బ్లాకులు - 10 నెంబర్లు. | 5750 | 5750 | 4 మా॥ |
| 5. | "D" టైపు బ్లాకులు (6 యూనిట్లు) 14 నెంబర్లు. | 5250 | 5250 | 4 మా॥ |

2. టెండరు ఫారములు ఒక్కొక్క గ్రూపుకు నెల్సుటాక్సుతోనహా రు. 10-20 (పది రూపాయల యిరువది నయాపైసలు) చొప్పున సూపరింటెండింగు ఇంజినీరువారి ఆఫీసునుండి ది 10-9-62 తరువాత పొందవచ్చును.

3. టెండరు ఫారములకు దరఖాస్తులు ది 10-9-62 లోపుగా పంపవలయును.

4. కంట్రాక్టు ఫారము: L.S. (లంప్‌సమ్).

5. టెండరు ఫారముల ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, కన్‌స్ట్రక్షన్ డివిజను, శ్రీశైలంవారి పేరట "P.W.I. Remittances" ఖాతా క్రింద ఎగ్జిక్యూటివ్ యింజినీరుగారి జ్యూరిస్‌డిక్షన్‌లోనున్న ట్రెజరీలోగాని, సబ్-ట్రెజరీలోగాని చెల్లించి సరదు చలాను టెండరు ఫారములకొరకు దరఖాస్తుతో పంపవలయును.

(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగు ఇంజినీరు,
యస్. యస్. నాగార్జున సర్కిల్, గుంటూరు-4.

18-8-62.


## స్కూటర్ల ధరలను తగ్గించని పక్షంలో....

### పరిశ్రమను జాతీయం చేయగలమని కేంద్రమంత్రి శ్రీ కృష్ణమాచారి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 20—

మోటారు సైకిళ్ళు, స్కూటర్ల ధర 15 వందల రూపాయలకు తగ్గించనిపక్షంలో ఆ పరిశ్రమను స్వాధీనం చేసుకొనే సమస్యను ప్రభుత్వం పరిశీలించవలసివుంటుందని వీటి ఉత్పత్తిదారులను పోర్టుఫోలియోలేని కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న హెచ్చరించారు.

మోటారు పరిశ్రమ, దానికి సంబంధించిన ఇతర పరిశ్రమల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మామూలు మనిషి తన పనికి వెళ్ళడానికి అవసరమైన రవాణా సౌకర్యాలను ఈ పరిశ్రమ కలిగిస్తున్నందున ప్రభుత్వం ఈ వైపున అవలంబించవలసి వస్తుందని అన్నారు.

పెట్టుబడి వస్తువులకు ప్రాధాన్యత ఇచ్చి నప్పటికీ, దిగుమతులకు ప్రత్యామ్నాయాలను కనుగొనవలసిన ఆవశ్యకత వుందని ఆయన అన్నారు.

కేవలం పరిశ్రమను పెద్దది చేయడానికే కాక, న్యాయతకు, ధరలకు కూడా ప్రాధాన్యమివ్వాలని శ్రీ కృష్ణమాచారి హెచ్చరించారు.

### శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

సమావేశానికి అధ్యక్షత వహించిన ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, మోటారు బళ్ళలో ఎక్కువగా స్వదేశీ పరికరాలను వుపయోగించడం వెంటనే జరగకపోతే, ప్రస్తుత మోటారు కార్ల ఉత్పత్తి సంఖ్యను తగ్గించవలసివస్తుందని తెలియజేశారు.

మోటారు పరిశ్రమ, దాని అనుబంధ పరిశ్రమల సమస్యలను సమీక్షించడానికి ఈ సమావేశం ఏర్పాటైంది.

స్వదేశీ పరికరాలను ఎక్కువగా వినియోగించడానికి వీలుగా పెట్టుబడి వస్తువులకు విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చవలసిన అవశ్యకతను గురించి తర్చలో పాల్గొన్న ప్రతినిధులు ఉద్ఘాటించారు.

విదేశీ మారక ద్రవ్యం పరిస్థితిపై ఒత్తిడి తగ్గించవలసిన అవశ్యకతను గురించి శ్రీ కృష్ణమాచారి ఉద్ఘాటిస్తూ, కనీస అవసర వస్తువుల దిగుమతికే ప్రతి ఏటా 30 కోట్లు ఖర్చు అవుతున్నదని అన్నారు.

మోటారు పరిశ్రమ తన అవసరాలకానికాను తయారు చేయాలని ఆయన సూచించారు.

మోటారు సైకిళ్ళు, స్కూటర్ల ఉత్పత్తి విషయంలో ఆ పరిశ్రమ చేస్తున్న కృషి చాలా విరుత్సాహకరంగా వుందని ఆయన విమర్శించారు.

వాణిజ్య వాహనాలకు ప్రధాన ప్రాముఖ్యత, ఆ తరువాత మోటారు సైకిళ్ళు, స్కూటర్లకు, చివరగా పాసింజర్ కారులకు ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతున్నదని ప్లానింగ్ కమిషన్‌లో మోటారు పరిశ్రమ ప్రతినిధి శ్రీ టి. ఎన్. సింగ్ పేర్కొన్నారు.

మోటారు పరిశ్రమకు ప్రత్యేక ఉక్కును సంపాదించడంలో వున్న చిక్కులను ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

1963 చివరి నాటికి నూటికి 90 పంతులు స్వదేశీ పరికరాలను ఉపయోగించడానికి అవసరమైన పెట్టుబడి వస్తువుల రూపంలో సూచనలు చేయవలసిందిగా మోటారు పరిశ్రమను మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కోరారు.

సామాన్య రవాణా సదుపాయాలను అభివృద్ధిపరచడం, దిగుమతి పరికరాలను తగ్గించడం విషయంలో ఒక పద్ధతిని సూచించాలని ప్రధాన ఉత్పత్తిదారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రధాన ఉత్పత్తిదారులు, అనుబంధ పరిశ్రమదారుల సంయుక్త సంఘం సెప్టెంబర్ 15 వ తేదీనాటికి ప్రభుత్వానికి కొన్ని సూచనలను అందచేయగలదు.

ఈ సంయుక్త సంఘం నివేదికను ప్రభుత్వం పరిశీలించినమీదట ప్లానింగ్ కమిషన్‌కు నిర్దుష్టమైన ప్రతిపాదనలను అందజేస్తాయి.

## విశాఖపట్నంలో మార్కెట్‌ల నిర్మాణం

### రు. 35 వేలు అప్పుకై రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20-సామర్లకోట మునిసిపాలిటీ పట్టణంలోని కబేలాను అభివృద్ధిచేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి 20 వేలరూపాయల అప్పుకై విజ్ఞప్తిచేసింది.

ప్రొద్దుటూరులో మార్కెట్ స్టాల్‌ల నిర్మాణానికి, మునిసిపాలిటీ 25 వేల ఋణానికై రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

కబేలా నిర్మాణానికి ముచిలీపట్నం మునిసిపాలిటీ 15 వేలరూపాయల అప్పుకై రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

కబేలా నిర్మాణానికై నారాయణ ఖేడ్ మునిసిపాలిటీ కూడ ఆరువేల రూపాయల అప్పుకై రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

విశాఖపట్నంలో దండుబజార్ మార్కెట్టు నిర్మాణానికి 25 వేలు, చినవాల్తేరు మార్కెట్ నిర్మాణానికి పదివేలు, ఋణ సేకరణకై, నగర మునిసిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పైపు జిజైను కబేలా నిర్మాణానికి మండపేట మునిసిపాలిటీ పదివేల అప్పుకై ప్రభుత్వాన్ని కోరింది. ఇందు నిమిత్తమే బొబ్బిలి మునిసిపాలిటీ కూడ 10 వేల అప్పుకై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మునిసిపల్ మార్కెట్టు పునర్నిర్మాణానికి పిఠాపురం మునిసిపాలిటీ 40 వేల రూపాయల అప్పు కోరింది.

## కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, ఆగస్టు 20—నేడు విజయవాడ అనకట్టవద్ద కృష్ణానది నీటిమట్టం 12. 9 అడుగు ఉన్నది.

## విజయవాడలో ఆదర్శవివాహం

విజయవాడ, ఆగస్టు 20— విజయవాడ కమ్మ హాస్టల్‌లో నేటి ఉదయం రామిరెడ్డి పల్లి సమితి వి ఎల్. దక్షిణ్య, శ్రీ పాపా భద్రయ్యకు, కనుమూరు వాస్తవ్యురాలు, వితంతువు అయిన శ్రీమతి కనకరత్నమ్మకు, వివాహంజరిగింది. ఆచార్యులుగా శ్రీ కొడాలి దామోదరయ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీ గడ్డం విశ్వనాథం, శ్రీ వడ్డె శోభనాద్రి, నందిగామ సమితి ప్రెసిడెంటు శ్రీ వానిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్, రామిరెడ్డి పల్లి సమితి వైస్‌ప్రెసిడెంటు శ్రీ సోల విశ్వనాథం, వైరా పంచాయతి ప్రెసిడెంటు శ్రీ శాఖమూరి సీతారామయ్య, శ్రీయుతులు యలమంచిలి చలపతిరావు, యలమంచిలి రామకోటయ్య, నీరుకొండ అప్పారావు, కంతర్ల వెంకటరత్నం, తక్కెళ్ళపాటి శ్రీకృష్ణయ్య, మామిడి శేషయ్యగారలు వితంతు వివాహాల ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగిస్తూ, వధూవరులను అభినందించి ఆశీర్వదించారు. మహిళల తరపున శ్రీమతి యలమంచిలి ఉషారాణి శుభాకాంక్షలు తెలిపారు.

తొన్నలగడ్డ పంచాయతీ, మహిళా మండలుల తరపున పూలమాలలు సమర్పించారు. శ్రీ యలమంచిలి రామకోటయ్య అభినందనలు చెప్పారు. అనేకమంది బంధుమిత్రుల సమక్షంలో ఈ వివాహం అతి నిరాడంబరంగా జరిగింది. వివాహం తర్వాత తేనీటివిందు జరిగింది.

---

హైదరాబాద్, ఆగస్టు 20 — ప్రభుత్వ పరిశ్రమలలో కార్మికుల కరువు భత్యాన్ని మూలవేతనంలో విలీనం చేయాలని కార్మిక సలహాసంఘం సూచించిన తర్వాత కూడా ప్రభుత్వం దాన్ని అమలుజరపలేదని వర్కర్స్ శాఖ మజ్దూర్ సంఘం కార్యదర్శి శ్రీ అబ్దుల్ రసూల్ ఇటీవల తీవ్రంగా విమర్శించారు.

మాజీ ఫ్రెంచి స్థావరాల విలీనీకరణను ధ్రువపరచే పత్రాలను ఆగస్టు 16 వ తేదీన ప్రధాని నెహ్రూ, ఫ్రెంచి రాయబారి జీన్‌పాల్ గార్నియర్ పరస్పరం అందజేసుకుంటున్న దృశ్యం

## ఫిజోను కలుసుకొనడానికి నాగ విద్రోహుల యత్నం

### బ్రిటన్‌లో ప్రవేశానికి అనుమతి నిరాకరణ

లండన్, ఆగస్టు 19—

జనరల్ కైటే నాయకత్వాన గల ఒక నాగవిద్రోహ నాయకుల బృందం బ్రిటన్‌లో ప్రవేశించడానికి హోం శాఖ కార్యాలయం నిరాకరించింది.

న్యూయార్క్‌నుంచి త్వరలో ఇక్కడికు రాగలదని భావిస్తున్న నాగ విద్రోహి నాయకుడు ఫిజోను కలుసుకొనడానికి తాము బ్రిటన్ రాదలచామని ప్రస్తుతం పాకిస్తాన్‌లో వున్న నలుగురు నాగవిద్రోహ నాయకులు అభ్యర్థించారని. అయితే వీరి దగ్గర అనుమతి పత్రాలు లేనందువల్ల బ్రిటన్‌లో ప్రవేశించడానికి హోం శాఖ కార్యాలయం నిరాకరించినదని తెలుస్తున్నది.

ఈ నలుగురు నాగవిద్రోహులు బ్రిటన్‌లో ప్రవేశించడానికి మాజీ బ్రిటిష్ మిషనరీ శ్రీ జార్జి పాటర్‌సన్ ద్వారా విఫల యత్నాలు జరిగినవని, అయితే ఈ నలుగురు తాము బ్రిటిష్ పౌరులమనిగాని మాజీ బ్రిటిష్‌పాలిత ప్రాంతాల పౌరులమనిగాని నిరూపించిన పక్షంలోను, పాకిస్తాన్‌లో తిరిగి ప్రవేశించడానికి వారు తమపత్రాలను పొందివున్న పక్షంలోను బ్రిటన్‌లో ప్రవేశానికి అనుమతిస్తామని వైట్ హాల్ శ్రీ పాటర్‌సన్‌కు తెలియజేసింది.

దీనితో నాగ విద్రోహుల సానుభూతిపరులు కొంతమంది బ్రిటిష్ అటార్నీ - జనరల్‌పై రిట్‌ను వేశారు.

ఈ నాగవిద్రోహుల బృందాన్ని భారతీయ పౌరులుగానాని, లేక పౌరసత్వం లేని బ్రిటిష్ పౌరులుగానాని ప్రకటించాలని, ఇలా చేసినట్టయితే వారు బ్రిటన్‌లో ప్రవేశించడానికి అనుమతి లభించగలదని ఈరిట్‌లో పేర్కొన్నారు.

## పత్రికలు, పార్లమెంటరీ హక్కుల సమస్య

### వెంటనే పరిష్కృతం కావాలని శ్రీ హిరేన్ ముఖర్జీ ఉద్ఘాటన

హైదరాబాద్, ఆగస్టు 20— పార్లమెంటరీ హక్కుల సమస్యను ఇంకా ఆలస్యపరచకుండా వుండడం వాంఛనీయం కాదని, పత్రికలు, ప్రజలు ఈ విషయంలో శీఘ్రతీసుకొని అవసరమైన చర్యలు తీసుకొనబడేటట్టు చూడాలని, దానివల్ల పత్రికలు తమ విధులను సక్రమంగా నిర్వహించగలుగుతాయని పార్లమెంట్ సభ్యుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ నిన్న అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ సమావేశానికి ఇక్కడకు వచ్చిన శ్రీ ముఖర్జీ, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సమావేశంలో "పార్లమెంటరీ హక్కులు - పత్రికల పాత్ర" అన్న విషయంపై మాట్లాడారు.

ఉస్మానియా యూనివర్సిటీలో జర్నలిజం శాఖ ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎన్. ఎ. గోవిందరాజన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తన కార్యక్రమ నిర్వహణ పద్ధతి విషయంలోనే పార్లమెంటు అనుమతి ఇవ్వలేదని ఈ విషయంలోని కొన్నిరూల్సు, అనుభవం వల్ల ఏర్పాటైన సంప్రదాయాలు ఆచరణలో వున్నాయని, దీనివల్ల పార్లమెంట్ హక్కుల సమస్య మరింత క్లిష్టమైనదని శ్రీ హిరేన్ ముఖర్జీ ఉద్ఘాటించారు.

రాజ్యాంగంలో అవకాశం వున్నప్పటికీ హక్కుల క్రోడీకరింపు జరగలేదని, పత్రికలకు సమస్యలైన పాత్ర వున్నదని, ఆందులో పార్లమెంట్ జోక్యం చేసుకోరాదని అయన ఉద్ఘాటించారు.

పత్రికల స్వేచ్ఛా సమస్య వున్నదనీ, అంటూ విమర్శ అవసరంవున్నదనీ, పత్రికలుతప్ప ఈ పనిని మరెవరు చేస్తారని ఆయన ప్రశ్నించారు.

## చావు తెచ్చిన వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, ఆగస్టు 20—బళ్ళారి జిల్లాలో బస్సురూటను జాతీయం చేసినట్టు వార్త వినగానే శ్రీనివాస మోటార్స్ కంపెనీ యజమాని శ్రీ ఎం. వి. నారాయణప్ప గుండె ఆగి, మరిపోయారట.

## రాజధానిలో "ఆగస్టు 15" వేడుకలు

### మరికొన్ని సంస్థలలో

హైదరాబాద్, ఆగస్టు 20— ఇక్కడి అన్వారుల్ ఉలూమ్ కాలేజిలో ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం వైభవోపేతంగా జరుపబడింది.

ఈ సందర్భంలో ఏర్పాటయిన సమావేశంలో డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రసంగిస్తూ విద్యార్థులు దేశభవిష్యత్తుపైన, తమపైన విశ్వాసం కలిగివుండడం అత్యవసరమని ఉద్బోధించారు. దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించే నిమిత్తం ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను పటిష్ఠం చేయడానికి ఇదొక్కటే మార్గమని ఆయనన్నారు.

అయితే నిరుత్సాహంద్వారాను, అవిశ్వాసము వల్లను కలిగే నిరాశమాత్రము ప్రమాదకరమైనదని హెచ్చరించారు.

వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా జాతీయ సమైక్యభావాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు

కాలేజిలో గణితశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ అబ్దుల్ గఫార్‌ఖాన్‌కూడ ప్రసంగించారు.

అంతకు ముందు, కాలేజి ప్రిన్సిపాల్ ఆలీ అక్బర్ సభికులకు స్వాగతం చెప్పారు.

మూసీరాబాద్‌లోని కార్మిక సంక్షేమ కేంద్రంలో భారత స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడింది.

కార్మికశాఖ ప్రాంతీయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎస్. కె. బారి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. పాలు మిఠాయిలు బాలబాలికలకు పంచిపెట్టారు

ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్, కామర్స్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

రాత్రికి యూనివర్సిటీ భవనాలన్నీ విద్యుద్దీపాలతో చక్కగా అలంకరించారు.

ఇక్కడి ఆంధ్ర మహిళా సభవారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగిస్తూ మహిళలు విచారాన్ని, భయాన్ని విడనాడి, జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ధైర్యంతో ఎదుర్కొని, దేశ పురోభివృద్ధికి, అభ్యున్నతికి హృదయపూర్వకంగా కృషి చేయాలని ఉద్బోధించారు

స్త్రీలలో యెక్కువ మంది విద్యావంతులు కావలసిన అవసరం కలదని చెప్పారు.

ఈ సమావేశాన్ని ఇక్కడి ఆదిగమెట్టలోని ఆంధ్ర మహిళాసభ ఆవరణలో ఏర్పాటు చేశారు.

అంతకు ముందు మహిళాసభ కార్యదర్శి శ్రీమతి సుగుణమణి శ్రీమతి దేశముఖ్‌ను పూలమాలవేసి సత్కరించారు.

శ్రీమతి ఎల్. లక్ష్మీనరసమ్మ వందన సమర్పణ చేశారు.

## రైలుప్రమాదాల విచారణ సంఘం

### నివేదిక సమర్పణలో జాప్యం కావడంపై లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20— డాక్టర్ హెచ్. ఎన్ కుంజ్రూ అధ్యక్షతన ఏర్పాటైన రైలు ప్రమాదాల దర్యాప్తు సంఘం తన నివేదికను సమర్పించడంలో ఎందుకు జాప్యం జరుగుతున్నదని పలువురు సభ్యులు నేడు లోకసభలో ప్రశ్నించారు.

శ్రీ ఎస్. ఎమ్. జెనర్జీ, తదితరులు అడిగిన ప్రశ్నకు రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ సమాధానమిస్తూ, విచారణ సంఘం తన నివేదికను ఎప్పుడు సమర్పించగలదో ఇప్పుడు చెప్పడం కష్టమని, అయితే త్వరలో ఆ సంఘం కొన్ని తాత్కాలిక సిఫార్సులను చేయవచ్చునని తెలియజేశారు.

విచారణసంఘం చమాపేక్షమైనా, కాకపోయినా సభ్యులకు రోజుకు పందరూపాయలు చెల్లించడం జరుగుతున్నదు. దీనికారణంగా ఆ సంఘం కార్యకలాపాలు జాప్యం అవుతున్నాయని వచ్చిన వార్తలు నిజమేనా అని శ్రీ మొరార్కా ప్రశ్నించారు

ఈ ప్రశ్న సక్రమంగాలేదని, సంఘ సభ్యులకు ఎంతచెల్లిస్తున్నారో వివరాలతనకు తెలియవని, ఈ సమాచారాన్ని సభవారికి తరువాత సమర్పిస్తామని శ్రీ ఖాన్ సమాధాన మిచ్చారు.

## "నైతిక విలువలు పాటించాలి"

### శ్రీ మురార్జీ ఉద్బోధ

బొంబాయి, ఆగస్టు 20—కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ మొన్న బొంబాయిలో ప్రసంగిస్తూ మన ప్రజలు సమైక్యంతో కష్టించి పనిచేస్తున్నందున ఎట్టి చిక్కులు ఎదురైనా దేశాభ్యున్నతిని సాధించి తీరగల మన్నారు.

భౌతిక సంపదపై కంటె నైతిక విలువలపై ఆధారపడిన అభివృద్ధిని మనం సాధించడం అవసరమని ఆయన చెబుతూ మన దేశంలో మానవతా దృక్పథం అనాది నుంచి వుంటూనే వున్నదని, దానిని మనం పెంపొందించుకుంటే అప్పుడు భౌతిక సంపద మనకు సుఖాన్ని చేకూర్చ గలదని అన్నారు.

## షెడ్యూల్డు జాతుల కమిషన్ నివేదిక

### పరిశీలనకై నవంబరులో గోష్ఠి ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 19— అఖిలభారతీయ అధిమజాతి సేవకసంఘ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై షెడ్యూల్డు జాతుల విషయంలో శ్రీ దేబర్ నాయకత్వాన ఏర్పాటైన కమిషన్ నివేదికలోని అంశాల అమలును గురించి చర్చించే నిమిత్తం నవంబరు నెలలో పాట్నాలో ఒక గోష్ఠి ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

నేటి సమావేశానికి ఈ సంఘం అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు.

## మాస్టర్ తారాసింగ్, పతేసింగ్‌ల విడుదల

అంబాలా, ఆగస్టు 20—అకాలీదళంలో వివిధ వర్గాల నాయకులు మాస్టర్ తారాసింగ్, సంత్ పతేసింగ్‌లను, గత రెండు రోజులలో అరెస్టు చేసిన తదితర నాయకులను నేడు విడుదల చేశారు

## [illegible]

మద్రాసు ఆగస్టు 20— ఈ నెల 22 వ తేదీ ఉదయం వరకు వాతావరణ సూచన: ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలోను కొద్దిపోట్లు ఒక మోస్తరి వర్షాలుగాని, ఉరుములతో కూడిన జల్లులు గాని పడవచ్చు.

## ప్రపంచ విజ్ఞాన సమితి లక్ష్యాల అవగాహనకు కృషి

### ఇండియన్ నేషనల్ కమిషన్ పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 19— ఇండియాలో ప్రపంచ విజ్ఞాన సమితి లక్ష్యాల అవగాహనను పెంపొందించడానికి కృషిచేసే నిమిత్తం ఏర్పాటు చేసిన ఇండియన్ నేషనల్ కమిషన్ సభ్యుల పేర్లను ఇండియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ కమిషన్‌కు కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి, విద్యామంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. కిర్పాల్ వరుసగా అధ్యక్షి, ప్రధాన కార్యదర్శులుగా వుంటారు.

విస్తృత ప్రాతిపదికపై ఈ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా దానిని ఇప్పుడు పునర్నిర్మించారు.

ఈ కమిషన్ ప్రధాన లక్ష్యాలివి: 1 ఇండియాలో ప్రపంచ విజ్ఞాన సమితి లక్ష్యాల కార్యక్రమాల అవగాహనను పెంపొందించడం, 2. ప్రపంచ విజ్ఞాన సమితికి, విద్య, శాస్త్రీయ, సాంస్కృతిక రంగాలలో పురోభివృద్ధికి కృషి చేసే సంస్థలకు మధ్య లయజాన్ సంస్థగా వ్యవహరించడం 3: ప్రపంచ విజ్ఞాన సమితికి సంబంధించిన విషయాలపై ఇండియా ప్రభుత్వానికి సలహా లివ్వడం.

## రాజస్థాన్‌లో మరొక ఆధునిక వ్యవసాయ క్షేత్రం

### ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 19—రాజస్థాన్‌లో సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రానికి సమీపాన జెట్‌సార్ ప్రాంతంలో మరొక ఆధునిక వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

సూరత్‌ఘర్ పద్ధతిలో దేశంలో యంత్ర సహాయంతో వ్యవసాయం చేసే పెక్కు క్షేత్రాలను ఏర్పాటు చేయడాన్ని గురించి పరిశీలిస్తున్న నిపుణులసంఘం సిఫారసును పురస్కరించుకుని ఈ నిర్ణయం జరిగింది.

## అస్సాంలో వరదలు

### లక్ష్మీపూర్ జిల్లాలో 28 గ్రామాలు దెబ్బతిన్నవట

గౌహతి, ఆగస్టు 20—అస్సాంలోని కొండప్రాంతాలలో భారీవర్షాలు పడిన కారణంగా బ్రహ్మపుత్ర, దాని ఉపనదులు బాగా పొంగినవని, తత్ఫలితంగా లక్ష్మీపూర్, సిబ్‌సాగర్, దర్రాంగ్, కామరూప్, గోల్పారా జిల్లాలలో విశాలమైన అనేక భాగాలు వరదలలో మునిగిపోయినవని అధికార పూర్వకంగా నిన్న ఇక్కడకు చేరిన వార్తలద్వారా తెలియవచ్చింది.

లక్ష్మీపూర్ జిల్లా ఉత్తర భాగంలో 28 గ్రామాలు వరదలవల్ల బాగాదెబ్బతిన్నవి అస్సాం ట్రంకురోడ్డుపైన బోబారా, దిబ్రూఘర్‌ల మధ్య మోకాటిలోతు నీళ్ళుండడంవల్ల బస్సులు, కార్లు రాకపోకలను నిలిపివేశారు.

దిబ్రూఘర్ సబ్ డివిజన్‌లో క్రిందటి శనివారం ఒక నెలమేరను దాటుతున్న ఆరుగురు వరద ప్రవాహంలో కొట్టుకొనిపోయారు అందులో ఇరువురి శవాలను మాత్రం ఒడ్డుకు చేర్చగలిగారు.

జోర్హాట్ సబ్ డివిజన్‌లోని మజూలి పోలీస్‌స్టేషన్ ప్రాంతమంతా బ్రహ్మపుత్ర వరదనీటితో నిండిపోయింది.

గౌహతిలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి.

### ముజఫర్‌పూర్ జిల్లాలో 66 వేల ఎకరాల ముంపు

పాట్నా, ఆగస్టు 20—బీహార్‌లోని బుర్హీ, గండక్, దామోదర నదులు పొంగడం వల్ల ముజఫర్‌పూర్ జిల్లాలోని సుమారు 554 గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నవని ఇక్కడకు వార్తలు చేరినవి. ఈ గ్రామాలు 481 చదరపుమైళ్ళ విస్తీర్ణంలో వున్నవి. ఈ గ్రామాలలో 5.15లక్